విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు
శుక్రవారం 20 సెప్టెంబరు 2024 8 పేజీలు

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఎంహెచ్ఆర్ కన్వెన్షన్‌లో గురువారం అమరజీవి కమ్యూనిస్టు కోటయ్య చిన్న కుమారుడు పచ్చల శ్రీనివాసరావు సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో టీడీపీ, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు, రైతు నాయకులు, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పేరేచర్ల ఇళ్ళ నిర్మాణాల్లో అక్రమాలపై
విజిలెన్స్ దర్యాప్తు
మంత్రి పార్థసారధి

విశాలాంధ్ర-మేడికొండూరు : రాష్ట్రంలోనే అతిపెద్ద ఇళ్ల నిర్మాణాల లేఅవుట్ అయిన మేడికొండూరు మండలంలోని పేరేచర్ల లేఅవుట్‌ను గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తొలుత లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాల్లో అవినీతిమయం ఎక్కువగా ఉందని బాధితులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సరైన రోడ్లు లేవని, త్రాగునీరు లేదని, కొన్ని ప్రాంతాలలో విద్యుత్తు సరిగ్గా లేదని, పలువురు లబ్ధిదారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నిర్మాణాలు చేపట్టడంలో, ఇళ్ల ప్లాట్లు కేటాయించడంలో లక్షలాది రూపాయలు చేతులు మారాయని, అర్హత లేకున్నప్పటికీ ముడుపులు తీసుకుని -మిగతా 2 లో ...

వైసీపీకి భారీషాక్!
జనసేనలోకి సామినేని ఉదయభాను

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎన్టీఆర్ జిల్లా జగయ్యపేటలో భారీ షాక్ తగిలింది. జగ్గయ్యపేట వైసిపి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను వైసీపీని -మిగతా 2 లో ...

నందిగం సురేశ్‌కు రిమాండ్ పొడిగింపు

వివరాలు 2 లో ...

పంట పొలాలను దున్నివేస్తున్న రైతులు

విశాలాంధ్ర-తాడికొండ : తుఫాను తెచ్చిన తంటా... రైతులు పంట పొలాలను దున్నివేస్తున్నారు. ఆగస్టు 30, 31 తేదీలలో వచ్చిన తుఫాన్‌తో పంట పొలాలు దెబ్బతిన్నాయి. ఏటా మాదిరి గానే ఈ ఏడాది కూడా మండలంలో -మిగతా 2 లో ...

22న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గం

విశాలాంధ్ర-తిరువూరు: మైలవరం సీపీఐ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీన (ఆదివారం) మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కే.ఎం.యు.) ఎన్టీఆర్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పే నరసింహారావు, చిలుకూరి వెంకటేశ్వర రావులు ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లివిల్సన్, రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వర రావు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, వ్యవసాయ కార్మిక -మిగతా 2 లో ...

రుణాలు రీ షెడ్యూల్ చేసుకోండి
రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జే.నివాస్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వరద బాధిత ప్రాంత ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు బ్యాంకులు ముందుకు వచ్చి కల్పించిన రుణాలు రీ షెడ్యూల్ సౌకర్యాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జే.నివాస్ సూచించారు. లీడ్ బ్యాంక్ యూబీఐ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నివాస్, జిల్లా కలెక్టర్ సృజన, బ్యాంకర్లు, బీమా సంస్థల ప్రతినిధులతో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రభావంతో కష్టాల్లో ఉన్న బాధితులకు భరోసా కల్పించేలా, విశ్వాసం పెంపొందించేలా బ్యాంకులు నగరంలోని 179 సచివాలయాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సేవలతందించాల న్నారు. ఏడాది మారటోరియంతో పాటు రుణాల రీషెడ్యూలింగ్‌తో పాటు ముంపు బారిన పడిన గ్రౌండ్ ఫ్లోర్, కుటుంబాలకు రూ.50వేలు, మొదటి, ఆపై అంతస్తుల్లో ఉన్న వారికి రూ.25వేల రుణాలు మంజూరు చేయవచ్చన్నారు. రుణాలకు మూడు నెలలు మారిటోరియం, 36 నెలలు రీపేమెంట్ పీరియడ్ వర్తిస్తుందన్నారు. చిన్న వ్యాపార, వాణిజ్య సంస్థల అవసరాలకు అనుగుణంగా పెట్టుబడి కోసం కొత్త రుణాలు కూడా మంజూరు చేయవచ్చన్నారు. సహజ విపత్తు ప్రభావిత జిల్లాకు ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం అందించాల్సిన అన్ని సహాయ సహకారాలనూ అందించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. బల్క్ మెసేజ్‌లతో పాటు నేరుగా కూడా మాట్లాడి బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకునేలా వరద ప్రాంత ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. నీట మునిగిన మొదటి ఫ్లోర్‌కు రూ.25వేలు, ఆపై అంతస్తుల్లోని ఒక్కో కుటుంబానికి రూ.10వేలు పరిహారాన్ని సీఎం ప్రకటించినట్లు -మిగతా 2 లో ...

కమ్యూనిస్టు నాయకుడు నూకరాజు ఆకస్మిక మృతి
-సీపీఐ నాయకుల నివాళి

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ నగర నాయకుడు పందిరి నూకరాజు (59) ఆకస్మికంగా మృతి చెందారు. గురువారం కానూరులోని ఆయన నివాసంలో గుండెపోటు రావటంతో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

22న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గం

సంఘం ఎన్టీఆర్ జిల్లా సీనియర్ నాయకులు తూము కృష్ణయ్యలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జిల్లా కార్యవర్గ సభ్యులు, ముఖ్యులు సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

పేరేచర్ల ఇళ్ళ నిర్మాణాలలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు

ఇళ్ల ప్లాట్లు కేటాయించారని మరికొందరు వాపోయారు. కొందరు లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలను ఇప్పటివరకు తమకు చూపించలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నిర్మాణాలలో అవకతవకలు జరిగిన అంశంపై విజిలెన్స్ దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. దర్యాప్తులో బాధ్యులు అయినటువంటి వారిని వదిలే ప్రసక్తే లేదని, వారిపై చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకొని 11 వేల ఇళ్ళను మార్చి లోపు పూర్తి చేస్తామని తెలిపారు. మార్చి దాటితే లబ్ధిదారులకు రుణాలు రావని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రెండు వేల టన్నులు ఇసుక ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రధానమైన రోడ్లు నూతన నిర్మాణం చేపట్టి విద్యుత్ సౌకర్యం అందరికీ అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఇంటికి నీటి సౌకర్యం అందించేలా చర్యలు చేపడతామన్నారు. గుంటూరు నుంచి ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, మేడికొండూరు తహశీల్దార్ కె.కళ్యాణి, సీఐ నాగూర్ మీరా సాహెబ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వైసీపీకి భారీ షాక్

వీడుతున్నట్లు చెప్పారు. ఆయన జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసును తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభానుతో వివిధ డివిజన్లో కార్పొరేటర్లు మహాదేవ అప్పాజీ, మారుపిళ్ల రాజేష్, ఉమ్మడిశెట్టి బహదూర్ అత్తులూరి పెదబాబు తదితరులు అమ్మిశెట్టి వాసును మర్యాదపూర్వంగా కలిశారు.

పంట పొలాలను దున్నివేస్తున్న రైతులు

రైతులు వరి, పత్తి, మినుము, పెసర, జూటు, నువ్వుల పంటలను విస్తారంగా సాగు చేస్తున్నారు. అయితే ఇటీవల కురిసిన వర్షాల వల్ల మెట్ట భూముల్లో ఉన్న పంటలు సైతం దెబ్బతిన్నాయి. పల్లపు భూముల సంగతి చెప్పనక్కర్లేదు. చాలా చోట్ల పంటలు పనికిరాకుండా పోయి నీళ్లలో నానాయ్. పంట చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఉన్న పంటలను రైతులు దున్నివేస్తున్నారు. కొన్నిచోట్ల రోటవేటర్ వేస్తున్నారు. రబీ సీజన్లో రైతులు తిరిగి పంటలు వేసుకునేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. తిరిగి మళ్లీ పెట్టుబడులు పెట్టాలంటే భారంగా ఉందంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

రుణాలు రీ షెడ్యూల్ చేసుకోండి

తెలిపారని, దీనికి తోడు రుణాల రీషెడ్యూల్, వినియోగ, కొత్త రుణాల మంజూరుతో బాధుల కష్టాలను గట్టెక్కించవచ్చన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సమిష్టి కృషితో బాధితులకు చేయూతను అంచాలని, అందుకు యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. దీనికి బ్యాంకులు తోడై సమిష్టి కృషితో బాధితులకు చేయూత నిందించాల్సిన అవసరముందని సూచించారు. ఈ సమావేశంలో యూబీఐ రీజనల్ హెడ్ శ్రీధర్; ఎల్‌డీఎం ప్రియాంక, వివిధ బ్యాంకులు, భీమాసంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.

నందిగం సురేశ్‌కు రిమాండ్ పొడిగింపు

విశాలాంధ్ర-మంగళగిరి : వైఎస్సార్‌సీపీ బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు రిమాండ్ పొడిగించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో కొద్ది రోజుల క్రితం ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల రెండు రోజుల విచారణలో భాగంగా నందిగం సురేశ్‌కు 45 ప్రశ్నలు వేసి పోలీసులు సమాచారాన్ని రాబట్టారు. అత్యధిక ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోయినా కేసు దర్యాప్తులో కీలకమైన నాలుగు ప్రశ్నలకు అవసరమైన సమాధానం చెప్పారని సమాచారం. కేసులో భాగంగా వాయిదా నిమిత్తం గురువారం మంగళగిరి కోర్టుకు నందిగం సురేశ్‌ను హాజరుపరిచారు. మరో 14 రోజులపాటు రిమాండ్‌ను పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నందిగం సురేశ్‌ను గుంటూరు సబ్ జైలుకి తరలించారు.

అగ్నిమాపక అధికారిగా కృష్ణమూర్తి బాధ్యతలు

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల అగ్ని మాపక కేంద్రాధికారిగా గురువారం కంచికచర్ల అగ్ని మాపక కేంద్రంలో పి వి ఎన్ ఎం కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. అగ్నిమాపక సిబ్బంది ఆయనను సాధరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

ఘనంగా తెలుగు మాధ్యమాల దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సమైక్య భారతి, తెలుగు కళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై తెలుగు మాధ్యమాల దినోత్సవం ఘనంగా జరిగింది. వేదికపై అతిథులుగా కె డేవిడ్ రాజు, ఆచార్య ఎంసి దాస్, ఆచార్య గుమ్మా సాంబశివరావు, చంద్రనాయక్, పిన్నమనేని మురళీకృష్ణ, ప్రజానాట్యమండలి పిచ్చయ్య, కమ్ముల శేషుకుమార్, నల్లా పవన్ కుమార్ తదితరులు పాల్గొని మాధ్యమాలలో తెలుగు భాష పాత్ర ప్రాధాన్యతను గుర్చి ప్రసంగించారు. పి కన్నయ్య, చింతకాయల చిట్టిబాబు తదితరులు నిర్వహించారు.

అలరించిన చిత్ర గీతాలాపన...

అదే వేదికపై శ్రావణి, పరమేశ్వరి, స్వాతి, షబనా, డేవిడ్ రాజు, జయప్రభ, వెంకటేష్, సయ్యద్ అలీ, ప్రిన్స్, మధుసూదన్ తదితరులు పలు చిత్రాలలోని పాటలను రసభరితంగా పాడి శ్రోతల హృదయాలను పరవశింప చేశారు.

కమ్యూనిస్టు నాయకుడు నూకరాజు ఆకస్మిక మృతి

మరణించారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నగర సమితి నాయకులు నూకరాజు నివాసానికి చేరుకుని ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు మాట్లాడుతూ నూకరాజు 20 ఏళ్లుగా 6, 7 డివిజన్లలో సీపీఐ సహాయ కార్యదర్శిగా పని చేస్తున్నారని చెప్పారు. విశాలాంధ్ర దినపత్రికలో పనిచేస్తున్న ఆయన ఇటీవల పదవీవిరమణ పొందారని చెప్పారు. మొగల్రాజపురం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం సీపీఐ నగర కౌన్సిల్ సభ్యులుగా, 6వ డివిజన్ సహాయ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారని చెప్పారు. నూకరాజు కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా ఉన్నారని చెప్పారు. నూకరాజు మరణం సీపీఐకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నూకరాజుకి నివాలులర్పించిన వారిలో సీపీఐ విజయవాడ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము, కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మీ, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, 7వ డివిజన్ సహాయ కార్యదర్శి బద్దా మాణిక్యం, ఎస్ వీరాంజనేయరాజు, సీపీఐ 6, 7 డివిజన్ల నాయకులు బర్రె సత్యవతి, బి.మీనా, గండేటి మణి, ఇజ్జాడ పెద్ద లక్ష్మి, అలబాని అసిరినాయుడు, దిబ్బిడి శివ, కాళ్ల శ్రీనివాసరావు, జి.సింహాచలం, కాళ్ల అప్పలరాజు, స్థానిక నాయకులు, ఆర్.ప్రకాష్, కొడాలి గంగాధర్,గొల్కొండ వెంకట రమణ, తదితరులు ఉన్నారు.

నేడు అంత్యక్రియలు:

పందిరి నూకరాజు అంత్యక్రియలు శుక్రవారం జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. నూకరాజు మృతదేహాన్ని కానూరు నుంచి ఉదయం 9 గంటలకు మొగల్రాజపురంలోని బందులదొడ్డి సెంటర్‌కి తీసుకొస్తారని తెలిపారు. ఉదయం 10 గంటలకు అంతిమయాత్ర ప్రారంభమవుతుంది. బందులదొడ్డి సెంటర్ నుంచి విశాలాంధ్ర సెంటర్, చుట్టుగుంట మీదుగా కృష్ణలంకలోని స్వర్గపురి అంత్యక్రియలు జరుగుతాయని పేర్కొన్నారు.

నూకరాజు మృతికి విశాలాంధ్ర ఎంప్లాయిస్ యూనియన్ సంతాపం:

విశాలాంధ్ర దినపత్రికలో పనిచేసిన పందిరి నూకరాజు మృతికి విశాలాంధ్ర ఎంప్లాయిస్ యూనియన్ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించింది. నూకరాజు తన యావత్తు జీవితం విశాలాంధ్రలో పనిచేశారని యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.మురళీకృష్ణ ఆ ప్రకటలో పేర్కొన్నారు. యూనియన్‌లో సభ్యుడుగా ఉండి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని గుర్తు చేశారు.

నూకరాజు మృతికి జల్లి విల్సన్ దిగ్భ్రాంతి:

విశాలాంధ్ర పూర్వ ఉద్యోగి, సీపీఐ నాయకుడు పందిరి నూకరాజు మృతికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని పేర్కొన్నారు. నూకరాజు మరణం పట్ల విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాథ్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. విశాలాంధ్రలో నూకరాజు సేవలను గుర్తు చేసుకున్నారు. సీపీఐ నగర కౌన్సిల్ సభ్యుడు పందిరి నూకరాజు మృతికి సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బట్టీ చదువులకు స్వస్తి పలకాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రతి విద్యార్థి ఉద్యోగం వచ్చేవరకు చదువుకోవాలి ఇంజనీరింగ్ కావాలనే, డాక్టర్ కావాలని, ఎంబీఏ ఏదైనా కోచింగ్ గాని ఉద్యోగం వచ్చేవరకు చదువుతూనే ఉండాలని, అదే విధంగా బట్టీ పట్టి చదువు వద్దని అవగాహనతో కూడిన చదువు ఎంతో ముద్దని ప్రతి విద్యార్థి అవగాహనతో కూడిన చదువు చదవాలని ఆ చదువు జీవితంలో ఎంతగానో ముందుకు నడిపిస్తుందని మార్పు ట్రస్ట్ అధినేత సుయాజ్ రావూరి ఒక ప్రకటనలో గురువారం అన్నారు. మండలంలోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థికి జామెంట్రీ బాక్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుయాజ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు ట్రస్ట్ సభ్యులు రావూరి చిన్న కోటేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాఘవేంద్రరావు, ట్రస్ట్ సభ్యులు రావూరి సాధిక్, పాఠశాల కమిటీ చైర్మన్ భాను ప్రసాద్ (బాజీ), వైస్ చైర్మన్ ఆరేపల్లి రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు సీఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు పట్టణంలోని శ్రీ విశ్వతేజ యూపీ స్కూల్ ట్యుటోరియల్స్ విద్యార్థులు విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి 29000 వేల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. 29000 నగదు సీఎం సహాయ నిధికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వతేజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర ప్రసాద్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు సాహితీ సౌరభ్యాన్ని ప్రజలందరికీ అందించిన మహాకవి, పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగు జాతి గొప్పదనాన్ని, తెలుగు సాహితీ సౌరభాన్ని ప్రజలందరికీ అందించిన మహాకవి, పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మహాకవి, పద్మ భూషణ్ డా.బోయి భీమన్న 113వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అయింది. ప్రముఖ చిత్రకారులు, భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు మల్లికార్జున రావు అందించిన బొమ్మ కావ్య చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు.. అనంతరం బోయి భీమన్న సతీమణి, సుప్రసిద్ద కవయిత్రి హైమావతిని శాలువాతో సత్కరించారు.. బోయి భీమన్న పురస్కార గ్రహీత- 2024 మొవ్వ వృషాద్రిపతిని శాలువాతో సత్కరించి, రూ.2 లక్షలు నగదు పురస్కారాన్ని మంత్రి కందుల దుర్గేష్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాహిత్యాన్ని వేదికగా చేసుకుని కుల నిర్మూలనని చీల్చి చెండాడిన వ్యక్తి కీర్తి శేషులు బోయి భీమన్న అని కొనియాడారు. కార్యక్రమంలో బోయి భీమన్న మేనకోడలు మధుగీత, బోయి భీమన్న పురస్కార గ్రహీత -2024 సుప్రసిద్ద సాహితీ కారులు, నాటకరంగ ప్రముఖులు మొవ్వ వృషాద్రిపతి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. శ్రీనివాస్, సహాయ సంచాలకులు పెంచలయ్య, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: ఇటీవల వచ్చిన బుడమేరు వరద కారణంగా సర్వం కోల్పయిన సీపీఐ కార్యకర్తలకు సీపీఐ విజయవాడ నగర సమితి, 58 డివిజన్ కమిటీ సంయుక్తంగా 20కిలోల బియ్యం, బెడ్‌షీట్స్, 6 రకాల నిత్యావసర సరుకులను సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరావు చేతుల మీదగా పంపిణీ చేశారు. సింగ్‌నగర్ కృష్ణా హొటల్ సెంటర్ హొచిమిన్ భవన్ వద్ద గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ విజయవాడ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉండాలని చెప్పారు. కష్ట కాలంలో పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. త్వరలో అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

దసరా మహోత్సవాలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 3 నుండి 12వ తేదీ వరకు జరిగే దసరా మహోత్సవాలకు నగరపాలక సంస్థ చేయాల్సిన ఏర్పాట్లను సర్వం సిద్ధం చేస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నగరపాలక సంస్థ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. శరన్నవరాత్రుల్లో వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 35 లక్షల త్రాగునీటి వాటర్ బాటిల్స్, ప్యాకెట్లు, 150 తాత్కాలిక మరుగుదొడ్లు, 6 క్లాక్ రూమ్‌లు, 27 ప్రాంతాల్లో 1400 పారిశుధ్య కార్మికులతో మూడు షిఫ్టుల్లో పారిశుధ్య నిర్వహణ, 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు, యాత్రికులు వెళ్లే గిరి ప్రదక్షిణ దారిలో ప్యాచ్ వర్క్ పనులు నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో లాగానే ఈసారి కూడా భవాని భక్తుల రెడ్ క్లాత్ కొరకు కన్వేయర్ బెల్ట్, 18 ట్రాక్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

24, 25 తేదీల్లో మండల స్థాయి స్కూల్ గేమ్స్



విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 24, 25తారీకులలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎన్ శివశంకర్ రావు పేర్కొన్నారు.. మొవ్వ మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోసూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 24 తారీఖున అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, చెస్, యోగ లలో, 25న మొవ్వ శ్రీ మండవ కనకయ్యజిల్లా పరిషత్ హై స్కూల్ లో అండర్ 14, 17 విద్యార్థిని విద్యార్థులకు అథ్లెటిక్స్ మరియు షటిల్ బ్యాట్మెంటన్ గేమ్స్ లో పోటీలు నిర్వహించడానికి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు. ఈ పోటీలలో సెలెక్ట్ అయిన విద్యార్థుల వివరాలను 26వ తారీకు ఆన్లైన్ చేసి జిల్లా కమిటీకి పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 కే శ్రీలక్ష్మి, స్కూల్ గేమ్ ఫెడరేషన్ మొవ్వ మండల సమన్వయకర్త గానున్న కోసూరు హైస్కూల్ పిడి కూనపరెడ్డి చందు పాల్గొని పలు సూచనలు ఇచ్చారు.

22 నుంచి యూపీఎస్సీ మెయిన్స్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈనెల 20వ తేదీ నుంచి 22 వరకు, తిరిగి 28, 29 తేదీల్లో నిర్వహించే యుపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఆర్‌వో శ్రీనివాసరావు తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లుపై స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డీఆర్వో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపీఎస్సీ మెయిన్స్ నగరంలోని సీవీఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఈనెల 20 నుంచి 22 వరకు, 28, 29 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 136 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. పరీక్షల నిర్వాహణకు ఇద్దరేసి వెన్యూ సూపర్‌వైజర్లు, అసిసెటంట్ సూపర్‌వైజర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలతో పాటు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో యుపీఎస్సీ జాయింట్ సెక్రటరీ సంతోష్ అజ్మీరా, అండర్ సెక్రటరీ సునీల్‌కుమార్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి ఫరూక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇదే లక్ష్యంతో కార్యాచరణ అమలుకు చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం విజయవాడలో వరదవిపత్తుతో ముంపుకు గురైన ప్రాంతాలలో నష్టపోయిన 60 మసీదులకు మైక్ సెట్లు, ముసల్లాలు (కార్పెట్) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.దాదాపు రూ.9లక్షల విలువైన 60 మైక్ సెట్‌లు, అమ్ప్లిఫైర్స్, రూ.15లక్షలతో జానిమాజ్(ప్రేయర్ మాట్స్)లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంజుమన్ అహలే ఇస్లాం లిప్రొద్దుటూరు కడప జిల్లా, కర్నూల్ ముస్లిం సోదరులు జాహిద్ అలి ఖాన్ ఆధ్వర్యంలో,మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సహకారంతో నిర్వహించిన పంపిణీ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోమైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు ఎంఎస్ బేగ్, అబ్దుల్ రజాక్,మౌలానా హుస్సేన్ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇస్మాయిల్ ఖురేషి, తౌహిద్ అంజుమ్, నాదిర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి మైత్రీ ఫౌండేషన్ లక్ష విరాళం

విశాలాంధ్ర-మచిలీపట్నం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పట్టణంలో దుకాణాలన్ని తిరిగి సేకరించిన విరాళాలు మొత్తం కలిపి 1 లక్ష 116 ల ను సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఇచ్చారు. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో సీఎం ని కలిసి మైత్రీ బృందం చెక్ ఇచ్చి మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు బి బి ఎస్ ప్రసాద్,కనకరాజు,దీప్తి, వక్కంటి రమాదేవి, ఫణి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం-కోటిపల్లి రైల్వే ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర ప్రభుత్వం రైల్వేలను అత్యాధునిక నూతన హంగులతో అభివృద్ధికి ఎద్దఎత్తున నిధులు కేటాయిస్తుందని వాటిని సద్వినియోగించుకుని రాష్ట్రంలో ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించటానికి కృషి చేయాలని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి,నరసాపూర్ పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ రైల్వే అధికారులకు సూచించారు. గురువారం డివిజనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైల్వే అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో కేంద్రమంత్రి డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్,అధికారులు,బ్రాంచ్ అధికారులతో డివిజన్‌లో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులు వాటి పురోగతిని డిఆర్ఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రధానంగా నరసాపురం-కోటిపల్లి కొత్త రైల్వేలైన్ గురించి అడిగి తెలసుకున్నారు. అలాగే అమలాపురం-నరసాపూరం మధ్య రైల్వే ఇప్పటికే పూర్తి చేసిన పనులు-వంతెనల నిర్మాణంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవలసిన భూసేకరణ గురించి అధికారులు మంత్రికి వివరించారు. అమృత్ భారత్ స్టేషన్ పనులు ఎటువంటి అటంకాలు లేకుండా పనులు అన్ని శరవేగంగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన సహాయసహకారాలు అందించే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో ఏడిఆర్ఎ శ్రీనివాసరావు కొండా (ఆపరేషన్స్), ఛీఫ్ ఇంజనీరు(నిర్మాణం) ఎమ్‌వివిఎస్ రామరాజు, సీనియర్ డిసిఎం వి. రాంబాబు,సీనియర్ డిఇఎన్, కో-ఆర్డినేషన్ ఎస్. వరుణ్ బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK GOUSIA BEGUM** (Old Name), Resident of Door No. 6-148/A, Tadigadapa, Vijayawada, Krishna District, Andhra Pradesh. I have changed my name as **MOHAMMAD GOUSIYA** (New Name) W/o. **MOHAMMED NAZEEMULLA**. Hereafter my name is known as **MOHAMMAD GOUSIYA** (New Name) W/o. **MOHAMMED NAZEEMULLA** for all purposes.

CHANGE OF NAME

I, JASTI GEETH LAKSHMI (Old Name) W/o. Jasti Jagadish Narendra Prasad, R/o. D.No. 8-18, Endowment Colony, Kanuru, Vijayawada, Krishna Dist. - 520 007, A.P. I have changed my name as **JASTI GEETHA LAKSHMI** (New Name). Here after my name is known as **JASTI GEETHA LAKSHMI.**

In The Court of The Prinicipal Civil Judge (Junior Division) at Vijayawada
O.S.No. 857/2023

Between :
Canara Bank, Rep by its Manager
Main Branch, Vijayawada - **Plaintiff**
And
Kalepalli Sravani - **Defendant**

Substitute Service Summons

Kalepalli Sravani, W/o K.Naga Sunil,
R/o D.No. 41-20/8-55, Lal Bahadur Street,
V.M.Rangaiah School, Krishna Lanka,
Vijayawada. - **Defendant**

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై దావా సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు దావా సంగతులు తెలియచేయవలసినదిగా పై కోర్టువారు ఆదేశించియున్నారు. కావున ది. **27-09-2024**వ తేదీన ఉదయం **10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 27-09-2024

BSNK LAW ASSOCIATES
B.Suryanarayana Kumar, B.Com, B.L. (BSNK)
B.Sai Krishna Karthik, MBA, L.L.B. (BSNK)
32-15-104, 1st Floor, 0-1, Classic Towers,
Ratnamamba Street, Moghalrajpuram,
Vijayawada- 520 010.
Cell : 9848017859, 8185956019
Vijayawada : Dt : 10-09-2024

ప్రకటన

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన **కొఠారి వెంకట రామమోహనరావు గారి కుమారుడు కొఠారి వెంకట సాయి రమేష్ గారు 19.09.2024వ తేదీన** విక్రయ బయానా అగ్రిమెంటును విజయవాడ కాపురస్తులు **యర్రపోతు అనంత రామయ్య గారి కుమారుడు యర్రపోతు బాల నాగరాజు గారి** వలన వ్రాయించుకొని, కొంత అమౌంట్ అడ్వాన్సుగా చెల్లించియున్నారు. అయితే **ది.26.07.2021వ తేదీన వల్లూరు పాకాలరావు గారి కుమారుడు వల్లూరు గోపీ చంద్ర గారి** వలన విక్రయ హక్కులతో జి.పి.ఏ.ని **యర్రపోతు బాల నాగరాజు గారు** వ్రాయించుకొని, దానిని విజయవాడ జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో **డాక్యుమెంటు నెం. 6274/2021రుగా** రిజిష్టరు పొందియున్న ఆస్తి అనగా కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామంలో చేరిన **సర్వే నెం.115-1, డోర్ నెం.12-11ర్లు దాఖలా మొత్తం చ.గ. 1815.0లలో** నా క్లయింట్ **చ.గ.145.2లు** స్థిరాస్తి నివేశన స్థలమునకు కొనుగోలు పొందుటకు పై విధంగా విక్రయ ఖరారు పొంది, రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధపడి వున్నారు. అయితే ఒకవేళ ఈ స్థిరాస్తిపై ఎవరికైనా ఎట్టైనా అభ్యంతరములు మరియు క్లయిములు వున్న యెడల, ఈ తేది లగాయితు **7 రోజులు లోపుగా** ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు లేక పోస్టుద్వారా తెలియపర్చగలరు, అలాగాక ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు నా క్లయింటును ఏ విధంగాను బైండ్ చేయుజాలవని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

జి.శివప్రసాద రాజు, బి.కాం, బి.ఎల్.,
అడ్వకేట్ & నోటరీ, రి.నెం.5758,
23-5-6, వందనపువారి వీధి,
సత్యనారాయణపురం, విజయవాడ - 520011.

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 1869/2022

Between :
Canara Bank, Nidamanuru Branch
Vijayawada, Rep by its Manager - **Plaintiff**
And
1) Yelamandi Bharath, S/o Sadanandam
D.No. 54-20-97, Plot No : 17
Sri Nagar Colony,Vijaya Polytechnic
Vijayawada- 520008
2) Suma Sri Yeladandi, W/o Bharath
D.No. 54-20-97, Plot No 17, Sri Nagar Colony,
Vijaya Polytechnic Vijayawada- 520008
- **Defendants**

పై నెంబరు దావా వాది బ్యాంకువారు మీపై **రూ.2,75,669-56** పి.ఎస్‌కు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న తెలుపుకొనే నిమిత్తము ది. **27-09-2024**వ తేదీ ఉదయం **10.30** గం.లకు మీరు స్వయంగా గాని, లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దాసు త్రివిక్రమవ్యాస్
వాది బ్యాంకు తరపు న్యాయవాది
గాంధీనగర్, విజయవాడ- **520003**
సెల్ : **98482 07621**
విజయవాడ : తేది : **15-09-2024**

నర్సరీలపై పర్యవేక్షణ ఎక్కడ?

- అడ్డగోలుగా మోసపోతున్న రైతులు
- లాభదాయకంగా నర్సరీలు
- అధికారులకు నర్సరీలపై అధికారం ఎక్కడ
- తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం

విశాలాంధ్ర-వత్సవాయి : తుఫాను అనంతరం మండలంలోని రైతులు మిర్చి సాగుకు ఊపు అందుకున్నారు. మండలంలో నర్సరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మిగిలిన పంటలతో పోలిస్తే మిర్చిలో రైతు నష్టపోతే కోలుకోవడం చాలా కష్టమని రైతన్నలకు తెలిసిన విషయమే. విత్తనం కొనుగోలు సమయంలో మోసపోతే పంట ఏపుగా పెరిగినప్పటికీ రైతు కంట కన్నీరు మిగలాల్సిందే... ఇటీవల పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన నర్సరీలతో ప్రజలు దెబ్బతిన్న ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నర్సరీల ఏర్పాటు మొక్కలు పెంచుతున్న వారు ఏ రకం ఏ విత్తనం ఎక్కడ కొనుగోలు చేశారు. ఎలా పెంచుతున్నారు. రైతులకు ఎలా ఇస్తున్నారు. అనే విషయాలు అధికారులకు నర్సరీ యాజమాన్యం తెలియచేయాల్సి ఉంటుంది. ఒక నర్సరీ అనుమతి తీసుకొని రెండు మూడు నర్సరీలు నడుపుతున్నారని, సంబంధిత శాఖ అధికారులకు ఎంతో కొంత ముట్ట చెప్పడంతో వారు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు నర్సరీ యాజమాన్యాలు ధీమాను వ్యక్తం చేస్తూ మిగిలిన నర్సరీలకు కూడా భరోసానిస్తున్నారు. నర్సరీ అంటే రైతుకు భరోసా అనే మాట నుండి లాభాపేక్ష ధ్యేయంగా అడుగులు వేయటం కాకుండా పరుగులు తీస్తుందని పేర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారుల నిరంతరం పర్యవేక్షణ ఉన్నట్లయితే రైతు నష్టపోడని ఎవరైనా సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లే.. అధికారులు మాకు ప్రభుత్వం చూసే హక్కు ఇచ్చింది తప్ప వారిపై చర్యలు తీసుకునే హక్కు మాకు లేదని చేతులు దులిపేసుకుంటున్నారు. ఏది ఏమైనా కూడా రైతు నష్టపోవడానికి సంబంధిత అధికారులు కూడా తమవంతు కృషి చేస్తున్నారని అనడంలో సందేహం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వత్సవాయిలో గాంధీ పార్క్ సెంటర్ వద్ద మిర్చి నారు ఎక్కడ నుండి వస్తుందో తెలియదు, ఈ నర్సరీలో పెంచారు తెలియదు ఒక రూపాయి తక్కువ కావడంతో రైతులు ఎగబడి కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ నర్సరీలపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రైతు నట్టేట మునిగి పోతున్నాడు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మామూళ్ల మత్తులో నుంచి బయటకు వచ్చి రైతుల కష్టానికి విలువనిచ్చి సమగ్రస్థాయిలో నర్సరీలను పరిశీలిస్తే రైతుకు మేలు జరుగుతుందని మిర్చి రైతుల కోరుతున్నారు.

కమ్యూనిటీ భవనం, దోబీఖానాకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-చల్లపల్లి: పాగోలులోని సర్వే నెంబరు 429లోని సీలింగ్ భూమిలో దోబీఖానా, రజక సంఘం కమ్యూనిటీ భవనం నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ పాగోలు రజక సంఘం ప్రతినిధులు తహసీల్దార్ డి.వనజాక్షిని కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దారు వినతిపత్రం అందచేశారు. పాగోలులో సుమారు 170 మంది రజక కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కులవృత్తిపై ఆధారబడి జీవించే రజకులకు కమ్యూనిటీ భవనం, దోబీఖానాలు లేవన్నారు. సీలింగ్ భూమి 20 సెంట్లు కమ్యూనిటీ భవన నిర్మాణానికి కేటాయించాలనీ, 10 సెంట్లు దోబీఖానాకు కేటాయించాలనీ, గ్రామ పంచాయతీ తీర్మానం చేసేలా చొరవ చూపాలని కోరారు.

మొవ్వలో చీపుర్లు పట్టిన అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి : స్వచ్ఛతాహే సేవా..2024 పక్షోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన మొవ్వ పంచాయతీలో అధికారులు చీపురు పట్టుకొని రహదారులను ఉడ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాలలో ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎండిఓ జి సుధా ప్రవీణ్, తాసిల్దార్ కే మస్తాన్, ఎంఈఓ ఎన్.శివశంకరరావు, పంచాయతీ కార్యదర్శి కళ్ళేపల్లి సోమేశ్వరరావు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలకు ఫెసిలిటేషన్ సెంటర్

జిల్లా కలెక్టర్ జీ.సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ప్రత్యేకంగా స్థానిక విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బ్యాకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఈ కేంద్రం ద్వారా వివిధ సేవలు పొందవచ్చని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం నుంచి సేవలందించే ఈ ఫెసిలిటేషన్ కేంద్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్యాంకింగ్ సేవలు పొందేందుకు, అక్కడికక్కడే దరఖాస్తుల పరిష్కారంతో పాటు సమర్థవంతమైన ఫాలో-అప్ నిమిత్తం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ బ్యాంకుల ప్రతినిధులు ఈ కేంద్రంలో అందుబాటులో ఉండి రుణాల రీషెడ్యూల్, వినియోగ రుణాలు, మూలధన రుణాలు వంటి సేవలు పొందవచ్చని చెప్పారు. ఎవ్వరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా దరఖాస్తు ప్రక్రియతో పాటు సేవలు పొందే ప్రక్రియను సులభతరం చేసేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముంపు బాధితులు తమ పరిధిలోని బ్యాంకులు లేదా ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా సేవలు పొందొచ్చని తెలిపారు.

వంద రోజులు పాలనపై అవగాహన



విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని చిన పారుపూడి సచివాలయాన్ని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా గురువారం సందర్శించి పాలనా విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, పనితీరు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నడుచుకోవాలని అన్నారు. అనంతరం చంద్రయ్య కాలువ వంతులపై కల్వర్టు పరిశీలించి త్వరిత గతిన రైతులు ఇబ్బంది పడకుండా దాని నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయమని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నాయకులు మలినేని వెంకటేశ్వరరావు, కాగిత లక్ష్మీనారాయణ, చప్పిడి కిషోర్ ,ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, మండల ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ), పంచాయతీరాజ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవా ప్రతి ఒక్కరి భాధ్యత

విశాలాంధ్ర-అవనిగడ్డ : దేశ శ్రేయస్సుకై నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగి భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా దేశమంతటా 15 రోజుల పాటు జరిగే స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాధ్యత వహించాలని ఎం.పి.పి తుంగల సుమతీ అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి తుంగల సుమతీ ఆద్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులము అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి బాల త్రిపుర సుందరీదేవి, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ సిటిజన్ యాప్ పై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలు జరుగుతుంటాయని, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల పై అవగాహన కలిగిన ఉండాలని విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ సీఐ ప్రకాష్ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్, మాచవరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సిద్దార్థ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ సిటీజన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ గేమ్స్, ఆన్‌లైన్ లోన్స్, క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం, పార్ట్ టైం జాబ్స్ అంటూ వాట్సాప్ ద్వారా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రం, ట్వీట్టర్, టెలిగ్రాం వంటి యాప్‌లలో ఫేక్ ఐడి మెసేజ్ రూపంలో వచ్చే లింకులతో జాగ్రత్త ఉండాలన్నారు. బ్యాంక్ కేవైసీ, ఆప్‌డేట్ ఓల్‌ఎల్‌ఎక్స్ ద్వారా ఆర్మీ అధికారులు అని చెప్పి తక్కువ రేట్‌కు వస్తువులు అమ్మకాలు చేస్తూ సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. నేరాలు బారిన పడకుండా వీడియో రూపంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సీఐ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గణనాథులకు వీడ్కోలు

విశాలాంధ్ర-కూచిపూడి : వినాయక చవితి వేడుకల్లో భాగంగా పలు ప్రాంతాలలో 13వ రోజు గురువారం నిర్వహించిన గణేశుని విగ్రహాల నిమజ్జనాలతో విఘ్నేశ్వరునికి వీడ్కోలు పలికారు.

గర్భిణీలు చిరుధాన్యాలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: గర్భిణీలు ప్రతిరోజూ ఆకుకూరలు చిరుధాన్యాలు ఎక్కువగా ఆహారంగా తీసుకోవడంతో శిశువు ఆరోగ్యంగా ఉంటారని పామర్రు ప్రాజెక్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.ఉషా తెలిపారు.గురువారం పమిడిముక్కల -3 అంగన్వాడీలో గర్భిణీకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు హెల్పర్లు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో క్రీడా పోటీలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎం.ఆర్.సి భవనంలో సెప్టెంబర్ 23 బాలికలకు, 24 బాలురకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కబాడ్డీ, కో కో , వాలీబాల్, చెస్, బ్యాట్‌మెంటెన్, యోగా, అత్లెటిక్స్‌లో టోర్నమెంట్ కమ్ సెలక్షన్ నిర్వహిస్తామని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. గురువారం ఎం.ఆర్.సి భవనంలో ఎం.ఈ.ఓ 2 పిచ్చేశ్వరరావు ఆద్వర్యంలో మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ పోటీలకు అన్నీ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, ఎయిడేడ్ పాఠశాల విద్యార్థులు అండర్ 14,అండర్ 17 వయస్సు కలిగిన వారు ఆ యా విభాగాల్లో ఈ పోటీలలో పాల్గోనవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ మునగాల ఉదయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు సనకా శ్రీకాంత్ పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్యసేవలు వేగవంతం : ఎమ్మెల్యే వసంత

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ముందస్తుగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నంలో ఎమ్.వి.ఆర్ కళ్యాణమండపంలో గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల)లతో కలసి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల కొరత సమస్య ఉందన్నారు. దీనిపై మంత్రి నారాయణకి వినతిపత్రం ఇచ్చామని, మరోసారి మంత్రి ని కలసి సమస్యను వివరిస్తానన్నారు. మిత్ర మల్టీస్పెషాలిటీ, శ్రీ ప్రత్యూష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ ఆసుపత్రుల వైద్యులు ఇక్కడి రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. అవసరమైన వారికి మందులు, పండ్లు ఇచ్చారు. ప్రభుత్వం సొంత గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ట్రస్టులు, స్వచ్ఛందసంస్థలు, దాతలు ఇటు వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.

తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిపై దర్యాప్తు జరిపించాలి

విశాలాంధ్ర-విజయవాడ : హిందువుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమల తిరుపతి దేవస్థానం వేదిక వివాదాస్పద వ్యాఖ్యలు ప్రచార మాధ్యమాల్లో వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే తిరుపతి లడ్డూ తయారీపై ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటుచేసి దర్యాప్తు జరిపించాలని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల ఆరాధ్యదైవం, ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యంగల తిరుమల తిరుపతి లడ్డూపై వివాదాస్పద వ్యాఖ్యలు వస్తున్న నేపథ్యంలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేయాలన్నారు. లేదా సిబిఐ విచారణ చేయించాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకో వాలని పార్టీ తరపున కోరుతున్నట్లు తెలిపారు.

శ్రీచైతన్యలో 'హెల్దీ ఇండియా'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి నెల గురువారం నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బ్రిడ్జిపాలెం శ్రీచైతన్య పాఠశాల నందు గురు వారం 'హెల్దీ ఇండియా' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాసవి స్కిన్ అండ్ హెయిర్ లేజర్ హాస్పిటల్ డాక్టర్ పి.ప్రవీణ్ విద్యార్థులకు ప్రత్యేక చెకప్ నిర్వహించి తగు సూచనలు, సలహాలు, మందులు అందజేశారు. అనంతరం శ్రీచైతన్య పాఠశాల ఆర్ఐ అప్పాజీ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత క్రమశిక్షణ, ఆరోగ్య అవగాహన, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, విద్య అందించడంలో శ్రీచైతన్య యాజమాన్యం ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి, అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపీ, డీన్ అశోక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సామాజిక చైతన్యానికి అక్షరాన్ని ఆయుధంగా మలచిన

మహోన్నత వ్యక్తి తాపీ ధర్మారావు

విశాలాంధ్ర, తెనాలి : సామాజిక చైతన్యానికి అక్షరాన్ని ఆయుధంగా మలచిన మహోన్నత వ్యక్తి తాపీ ధర్మారావు (తాతాజీ) సాహితీవేత్తల హృద యాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని రచ యిత రంగిశెట్టి రమేష్ అన్నారు. తెనాలి గాంధీ నగర్ ఇస్ఫ్ కార్యాలయ మీటింగ్ హాలులో అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన తాపీ ధర్మారావు 137వ జయంతి కార్యక్రమంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రసార మాధ్యమాలలో కీలకమైన పత్రిక, చలన చిత్ర రంగాల ద్వారా సాహితీ సేద్యం చేసిన ఘనుడు అన్నారు. వ్యవహారిక భాషోద్యమవాది, అధ్యయనకారుడు సంపాదకుడు, చరిత్రకారుడు, సినీమాటల పాటల కథాం చయిత ఇలా విభిన్న కోణాలలో సమాజ సేవ చేసిన మహో న్నతుడు తాపీ అన్నారు. తాపీ వారి రచనలు వెలవరించిన పుస్తకాలు పరిశోధన గ్రంథాలుగా నిలిచిపోయాయని చెప్పా రు. రచయిత, ఉద్యమ ఉపాధ్యా గ్రహీత అయినాల మల్లేశ్వ రరావు మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు. అలనాడు ప్రజాశక్తి విశాలాంధ్ర దినపత్రికల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన కార్యశీలిగా పేర్కొన్నారు. విశా లాంధ్ర దినపత్రిక వ్యవస్థాపకుల్లో తాతాజీ ప్రముఖపాత్ర వహించారని చెప్పారు. పత్రికా రంగం ద్వారా తెలుగు జర్న లిజానికి ఎనలేని సేవలందించారన్నారు. ఎందరో సుశిక్షితు లైన, స్ఫూర్తిదాయకమైన పాత్రికేయులను తెలుగు పాఠకు లకు పరిచయం చేసిన ఘనత తాతాజీదేనన్నారు. రచయిత పొన్నపల్లి గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ తాతాజీ

జయంతి కార్యక్రమంలో వక్తలు

సినీరంగ ప్రవేశం చేసి మోహినీ రుక్మాంగద చిత్రానికి దర్శకత్వం వహించారని ఎన్నో చలనచిత్రా లకు రచయితగా పనిచేశారని చెప్పారు. తెలుగు చలనచిత్ర రంగ చరిత్రలో లిఖించదగిన రైతు బిడ్డ, రోజులు మారా యి, కృష్ణ ప్రేమ, మాలపల్లి, చెంచులక్ష్మి, కీలుగుర్రం, పల్లె టూరిపిల్ల తదితర 37 చిత్రాలకు రచన చేశారని ఆ చిత్రాలు శతదినోత్సవాలకు నోచుకున్నాయని చెప్పారు. 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో ఆ సినిమాలకు మాటలు పాటలు రాసి ప్రముఖునిగా నిలిచారన్నారు. ఫిల్మ్ జర్నలిజం అభివృ ద్ధికి తాతాజీ ఎంతో ఇతోధికంగా తోడ్పడ్డారని చెప్పారు. ఆయన రాసిన రోజులుమారాయి, కాలచక్రం తదితర చిత్రా లకు "పూణే ఫిలిం ఇన్‌స్టిట్యూట్" సిలబస్‌లో పాఠ్యాంశా లుగా చేర్చిందని వివరించారు. బెజ్జంకి నాగమణి, సిహెచ్ శ్రీదేవి, పొన్నపల్లి గోపాలకృష్ణమూర్తి, విజయసారథి, కనపర్తి బెనహర్, ఆళ్ల నాగేశ్వరరావు, బొల్లిముంత కృష్ణ, అలపర్తి వెంకటేశ్వరరావు, విష్ణుమొలకల భీమేశ్వరప్రసాద్, చింపయ్య, లక్కరాజు లక్షణరావులు మాట్లాడారు. సభా ప్రారంభంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన రాసిన సినిమాలలోని పాటలను గాయని గాయకులు మృదు మధురంగా గానం చేశారు.

గత ప్రభుత్వ నీలినీడలు వెంటాడుతున్నాయి: నన్నపనేని

విశాలాంధ్ర-మంగళగిరి : గత ప్రభుత్వ నీలినీడలు మమ్మలిని వెంటాడుతున్నాయని టీడీపీ సీని యర్ నాయకురాలు నన్నపనేని రాజకుమారి ఆవేదన వ్యక్తంచేశారు. గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో ఆమె గురువారం మంగళగిరి కోర్టు కు హాజరయ్యారు. అనంతరం మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో అనుకోని విపత్తు ఏర్పడిన ప్పుడు ఏ ముఖ్యమంత్రి కష్టపడని విధంగా నారా చంద్ర బాబు నాయుడు కష్టపడ్డారని అన్నారు. నారా లోకేష్ మంగ ళగిరి నియోజకవర్గ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఘోరంగా ఓడించిన చింతా చచ్చిన పులుపు చావలేదన్న చందంగా జగన్ తీరు ఉందని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఐక్యతగా పనిచేస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న పనితీరుపై పవన్ కళ్యాణ్ అర గంట సేపు మాట్లాడిన తీరును అభినందించారు. ఏ తప్పు చేయకుండానే మంగళగిరి కోర్టుకు తిరగాల్సి రావటం బాధాకరంగా ఉందని 77 ఏళ్ల వయసులో కోర్టుకు వెళ్ళి రావటం ఇబ్బంది గానూ, వేదన కలిగిస్తుందని అన్నారు. నా లాంటి బాధితుల ఆవేదన మేరకే రెడ్ బుక్ అమలు చేయా ల్సిన అవసరం ఉందని అన్నారు. అమరావతి రాజధాని రైతులు చాలా కష్టపడ్డారని, రానున్న రోజుల్లో రాజధాని అభివృద్ధి చెందితే లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నందం అబద్దయ్య, గోవాడ దుర్గారావు, కూరపాటి మురళిరాజు పాల్గొన్నారు.

పంచాయితీరాజ్ సంస్థల స్థాపనకు బల్వంతరాయ్ మెహతా కృషి ప్రశంసనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజా స్వామ్య వికేంద్రీకరణకు.. పంచాయి తీరాజ్ సంస్థల స్థాపనకు బల్వంతరాయ్ మెహతా చేసిన కృషి ప్రశంసనీయమని అఖిల భారత పంచాయితీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు. స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ పరిషత్ కార్యాలయంలో దేశ పంచాయితీరాజ్ పితామహులు, స్వాతంత్ర్య సమరయోధులు బల్వంతరాయ్ మెహతా 59వ వర్ధంతి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా బల్వంతరాయ్ మెహతా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ 1957వ సంవత్సరంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ పని తీరును మెరుగుపరచటానికి ఏర్పాటు చేసిన జాతీయ సెంట్రల్ కమిటీకి బల్వంతరాయ్ మెహతా నాయకత్వం వహించారన్నారు. ఇవి స్థానిక పరిపాలన స్థాయిలో సమస్యలను పరిష్కరించటానికి ఎంతో ఉపయోగపడ్డాయని, మెహతా నేతృత్వంలో కమిటీ మూడంచెల పంచాయితీరాజ్ సంస్థల వ్యవస్థను సూచించినట్లు చెప్పారు.

ఆరోగ్యమైన వాతావరణాన్ని కల్పించండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర అన్నారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రం రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, బుడమేరు వంతెన, పైపుల్ రోడ్, ఉడా కాలనీ, న్యూ రాజీవ్‌నగర్, కండ్రిక జర్నలిస్ట్ కాలనీ, 33 తోముల రోడ్డు, ఆంధ్రజ్యోతి రోడ్డు, పీఎన్‌టీ కాలనీ, వాంబే కాలనీ, పైపుల రోడ్ జంక్షన్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని సైడ్ డ్రెయిన్లలో పూడికలు ఎప్పటికప్పుడు తొలిగించి రోడ్లన్నీ పరిశుభ్రంగా ఊడవాలని, వ్యర్థాలను ఎప్పటిక ప్పుడు తొలిగించటంతో పాటు రోడ్లన్నీ నీళ్లతో శుభ్రపర్చి నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో వీఎంసీ సీఎంఓహెచ్ డా.పి.రత్నావళి, ఈఈ శ్రీనివాస్, ఏఎంఓహెచ్ డాక్టర్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

భారత కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి : రాజసుందరబాబు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫొటో భారత్ కరెన్సీ పై ముద్రించాలని సామాజికవేత్త, ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందర బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఇద్వా సంఘం 22వ వార్షికో త్సవ వేడుకలు గురువారం స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దళిత మహిళల సామాజిక, సాంఘిక ఆర్థికపరమైన అంశాలలో ఇద్వా ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. పునర్విభజన చట్టంలో దళి తులకి అన్యాయం జరిగిందని అన్నారు. గిరిజనులకు మాదిరిగానే దళితులకు కూడా దళిత యూనివర్సిటీ కావాలని కోరుతూ 2014వ సంవత్సరం డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాదులో ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారని, అయితే ఆ వినతిపత్రం మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి గుంటూరు జిల్లా కలెక్టర్‌కి లేఖ వ్రాయగా అప్పటి కలెక్టర్ కాంతిలాల్ దండే గుంటూరు ఆర్డీవో, తాసిల్దా రులకు రాసి దళిత యూనివర్సిటీ ఏర్పాటు కోసం వంద ఎకరాలు సేకరించాలని లేఖ రాయడం జరిగిం దన్నారు. తదనంతరం కలెక్టర్ కాంతిలాల్ దండే రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఒక

ప్రపోజల్ పంపి దళిత యూనివర్సిటీ కోసం అందుకు కావలసిన భూమి కోసం ప్రతిపాదన పంపవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. ఆ తథాంతర కాలంలో అది పడకన పడిపోయిందని, నేటి ముఖ్యమంత్రి ఆ అంశాన్ని మళ్లీ తిరిగి చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన దళిత యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాంఘిక పరిష్కరణ గుర్తైన దళితులకు రెండు ఎకరాలు చొప్పున కుటుంబానికి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఇద్వా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వేటకుడి భారతి, గౌరవ అధ్యక్షురాలు బడుగు విజయలక్ష్మి, కార్యదర్శి వెంకటరత్నం, సుశీల అంబేద్కర్ యూత్ నాయకులు కాళ్ళ సాగర్, జోజులు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో స్వచ్చత హీ సేవ కార్యక్రమాలు

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్నల ఆధ్వర్యంలో స్వచ్చత హీ సేవ కార్యక్రమం గురువారం తెనాలి పురపాలక సంఘము 2,8,22వ వార్డులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువలలోని వ్యర్థాలను తొలగించి, వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, హెల్త్ ఆఫీసర్ డా.హెలెన్ నిర్మల, శానిటరి ఇన్‌స్పెక్టర్స్, మున్సిపల్ ఇండోర్-ఔట్‌డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

KITS AKSHAR INSTITUTE OF TECHNOLOGY
(Formerly Guntur Engineering College)
Approved by AICTE
Affiliated to JNTUK
Accredited with "A" Grade by NAAC
EAPCET Code: KITG
NH-16, Opp. Katuri Medical College, Yanamadala, Guntur - 522 019
M: 99517 13366, 99089 78444, 98669 53399, 90300 89039
website: www.kitsakshar.ac.in

EAPCET-2024 SPOT ADMISSIONS

Spot admissions shall be conducted for B.Tech. Courses for the vacancies in the branches mentioned below on 23-09-2024 Monday at 10.00AM in College Campus, as per the guidelines of the Convenor, EAPCET-2024.

B.Tech - ECE, CSE, CSE (AIML) & IT

Sd/- PRINCIPAL

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గురజాల వారి కోర్టులో

OS No.254/2015

Between

అద్దూరి వెంకట రామరాజు ... వాది

Vs.

నలబోతు ప్రభావతి మరియు ఇతరులు ... ప్రతివాదులు

టూ :-

1. నలబోతు రాము S/o అంకారావు హిందు, వయస్సు 35 సం॥ ... (D 6)
2. నలబోతు లక్ష్మణ్ S/o అంకారావు హిందు, వయస్సు 34 సం॥ ... (D 7)

పై ఇద్దరూ R/o D. No : 1- 229, సంతగుడిపాడు (గ్రామం), రొంపిచర్ల (మండలం), పల్నాడు (జిల్లా)

పై నెంబరు దావాను వాది దాఖలు చేసియున్నాడు సదరు దావాకేసంబంధించి శ్రీముఖులు నోటీసులు ఎన్నిసార్లు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొని ఉండలేదు. కావున పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టు వారు ది.23-09-2024 వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు గాని మరియు వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల సదరు దావాను మీకు వరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా ది. 23-09-2024

కోటా శ్రీనివాసరావు
వాది తరపు న్యాయవాది
గురజాల, పల్నాడు జిల్లా
సెల్ నెం. 9866469668

మక్కెన జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విను కొండ: వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు 59వ జన్మదిన వేడుకలు అభిమానులు మధ్య పట్టణ సమీపంలో గల సెయింట్ ఆన్స్ చెవిటి, మూగ, మానసిక వికలాంగుల పాఠశాల ఆవరణలో జరిపారు. కకు కట్ చేసి దివ్యాంగులకు పంచిపెట్టారు. అనంతరం వారికి దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు అందజేశారు. అన్నసంతర్పణ నిర్వహించారు. రెడ్డి వెంకట్ రత్నం, గుడివాడ గురునాథం, రోడ్డ వీరాంజనేయరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మక్కెన మల్లికార్జున రావు ఎంతో క్రమశిక్షణ నిబద్ధత కలిగిన నాయకుడని ఆయన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. మార్కెట్ నన్నేసా గోవిందరాజులు, ఇశ్రాయేలు, డి.కొండాచారి, వజ్రాల కృష్ణారెడ్డి, మన్యం వెంకటేశ్వర్లు, ఎర్రం శెట్టి జయరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - కారంపూడి : పట్టణంలో దాడులు నిర్వహించి కేజీ 250 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు సీఐ టీవీ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. గంజాయిని అమ్ముతున్న కాల్వ మహేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా మాచర్లకు చెందిన లక్ష్మీ శివ నాగమణి మహిళ వద్ద తను తీసుకొచ్చినట్లుగా తెలపడంతో ఆమెను కూడా అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారంపూడిలో గంజాయి అధికంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని దానిలో భాగంగా తన సిబ్బందితో నిఘా పెట్టడంతో మహేష్ పట్టుబడినట్లు తెలిపారు. గంజాయి రహిత కారంపూడిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. నిందితులను గురజాల సివిల్ కోర్టులో హాజరు పరచగా సివిల్ జడ్జి కెవివి సత్యనారాయణ వారిని 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు.

మాదిగల విజయోత్సవ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 21వ తేదీన తెనాలి వ్యవసాయమార్కెట్ నందు మాదిగల విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తారని, ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో చలో తెనాలి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమైక్య ఉపాధ్యక్షులు మాచర్ల బుజ్జి మాట్లాడుతూ ముఖ్య అతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కార్యక్రమానికి వస్తున్నారు. నియోజకవర్గం లోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, విద్యార్థులు, మహిళలను వేలాది సంఖ్యలో పాల్గొని ఈనెల 21న తెనాలిలో జరుగు సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరు శ్యామ్, పట్టణ అధ్యక్షులు పందుల కన్నీ, శావల్యాపురం మండల అధ్యక్షులు జోసెఫ్, ఈపూరు మండలం సమన్వయకర్త స్వర్ణ ముసలయ్య, బొల్లాపల్లి మండల అధ్యక్షులు దొరడ్ల పౌలు, నూజెండ్ల మండలం అధ్యక్షులు మంద రాజు, మాదిగ కోటి, పంతుల స్టీవెన్, ఆనంద, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో వైసీపీ విలీనం ఖాయం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర చరిత్రలోనే చెరగని సంక్షేమ సంతకం చేస్తున్న కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనతో విపక్ష వైకాపా దిక్కుతోచని స్థితిలో పడిందని, కాంగ్రెస్ పార్టీలో వారి విలీనం ఖాయంగా కనిపిస్తుందంటూ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా సాగుతున్న ప్రజాకర్షక పాలనతో ఇక వారికి పుట్టగతులు ఉండవనే వైకాపా నేతలంతా పక్క పార్టీల వైపు చూస్తున్నారన్నారు. ఈ నెల 20వ తేదీతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి వందరోజుల సందర్భంగా గురువారం గుంటూరులోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే కూటమి 100 రోజుల పాలన అద్భుతంగా ఉందని ప్రజలు శభాష్ అంటుంటే జగన్, వైకాపా నేతలు జీర్ణించుకోలేక అవస్థ పడుతున్నారని చురకలు వేశారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటునే రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయే జూన్-14వ తేదీన చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందని, మాటిచ్చిన సంక్షేమాన్ని రెండింతలుగా అందించడంలో కూటమి చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను వెయ్యి రూపాయలు పెంచారన్నారు. చంద్రబాబు సీఎం అయితే సంక్షేమం ఆగి పోతుందని ప్రచారం చేసిన వారంతా నాలుక కరుచు కుంటున్నారని చురకలు వేశారు. రామలక్ష్మణులాగా సమన్వయంతో పనిచేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దెబ్బతో వైకాపా మొత్తం తట్టాబుట్టా సర్దుకునే పనిలో పడిందన్నారు. ఈ సూపర్ హిట్టు జోడి పాలన, ఇటు రాజకీయంలోనూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. ఆ పార్టీలో కీలక నేతగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి తర్వాత ఆ పార్టీ పతనం మరింత వేగం పుంజుకోవడం ఖాయమన్నారు. బాలినేని బాటలోనే ఇంకా చాలామంది నాయకులు ఎవరి దారి వారు చూసుకుంటున్నారని, వైసీపీకి మనుగడ లేదని, అక్కడ ఉంటే ఉనికికే ప్రమాదమని వాళ్లంతా ఒక నిర్ణయానికి వచ్చేశారన్నారు. భవిష్యత్తులో ఏపీని దేశానికే ఆదర్శంగా స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ఆశయంతో చంద్రబాబు, పవన్ కష్టపడి పని చేస్తున్నారని, రానున్న 15 సంవత్సరాల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందుతోందని చెప్పారు.

రషీద్ హత్య కేసులో పొన్నవోలు పిటిషన్ దాఖలు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణంలో జులై 17న జరిగిన రషీద్ హత్య కేసులో కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్, వైసీపీ న్యాయ సలహాదారులు పొన్నవోలు సుధాకర్ రెడ్డి తెలిపారు. రషీద్ హత్యను నడిపించిన వారి పేర్లను కేసులో పోలీసులు నమోదు చేయలేదన్నారు. ప్రధాన నిందితుల పేర్లను కేసులో నమోదు చేయాలని వినుకొండ జూనియర్ సివిల్ కోర్ట్‌లో పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం మధ్యాహ్నం 11:10 నిమిషాలకు వినుకొండ మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకున్న పొన్నవోలును స్థానిక న్యాయవాదులు కలిశారు. అలాగే రషీద్ కుటుంబ సభ్యులు పొన్నవోలును చుట్టుముట్టి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. న్యాయవాది ఎం.ఎన్.ప్రసాద్, పొన్నవోలును కోర్టు హాల్లోకి తీసుకువెళ్లారు. కోర్టులో పిటీషన్ వేసిన అనంతరం ఆయన క్రిక్కిరిసిన న్యాయవాదులతో, రషీద్ కుటుంబ సభ్యులతో, వైసిపి కార్యకర్తలతో కలిసి బార్ అసోసియేషన్ హాల్ బయట మీడియాతో మాట్లాడారు. వినుకొండలో రషీద్ హత్య అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వినుకొండకు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించారని, రషీద్ హత్య కేసు ఆ కుటుంబానికి న్యాయం జరగకపోతే, ఈ కేసు తనను చూడమని జగన్మోహన్ రెడ్డి సూచించారన్నారు. రషీద్ హత్య కేసులో ప్రధానంగా మరో నలుగురు ఉన్నారని, ఇద్దరు ప్రధాన కుట్రదారులుగా ఉన్నారని, పోలీసులు నేటి వరకు వారిని అరెస్టు చేయలేదని అందువలన తాము కోర్టులో పిటిషన్ వేసామన్నారు. ఏ వైసిపి కార్యకర్తకు అన్యాయం జరగకూడదని ఆ బాధ్యతలన్నీ జగన్మోహన్ రెడ్డి తనపై పెట్టారన్నారు. రషీద్ హత్య కేసు పై పోలీసులు విచారణ చేస్తున్నారు కదా అని ఓ విలేకరి ప్రశ్నించగా పోలీసులు న్యాయబద్ధంగా పనిచేస్తే స్వాగతిస్తామని మేమెందుకు పిటిషన్ వేస్తామని పొన్నవోలు బదులిచ్చారు. ఈ హత్య కేసు పై మీరు ఢిల్లీ నుంచి గల్లీకి వచ్చారు. అని ప్రశ్నించగా తాను తమ నేత కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు వెళ్లానన్నారు. స్థానిక సీనియర్ న్యాయవాది ఎం.ఎన్.ప్రసాద్. మాట్లాడుతూ రషీద్ కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేసేందుకే పొన్నవోలు వినుకొండ వచ్చారన్నారు. టిడిపి దారుణాలు మితిమీరిపోయాయని, పోలీసు, అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడం లేదని, రషీద్ హత్యకు కారకులైన వారందరికీ శిక్ష పడేంత వరకు పోరాటం చేస్తారన్నారు. వీరితోపాటు ముస్లిం మైనార్టీ నాయకులు పిఎస్.ఖాన్, న్యాయవాది సికే రెడ్డి, రషీద్ కుటుంబ సభ్యులు, బంధువులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుంటూరు ఆటోనగర్‌లో వైభవంగా 'అతుల్ ఆటో' షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆటో వ్యాపార రంగంలో అగ్రగామిగా పేరుగాంచిన 'అతుల్ ఆటోస్' షోరూమ్ గుంటూరు ఆటోనగర్‌లో అందుబాటులోకి తీసుకొచ్చినట్టు అతుల్ ఆటో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ చంద్ర, రామ్‌కోర్ మేనేజింగ్ పార్టనర్ ప్రకాశరావు తెలిపారు. 29 యేళ్ళ అనుభవం కలిగిన రామ్ కోర్ డీలర్స్‌తో కలిసి ఏర్పాటు చేసిన 'అతుల్ ఆటోస్' షోరూమ్‌ను నీరజ్ చంద్ర, ప్రకాశరావు అతిథులుగా హాజరై గురువారం వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటోలను ఆవిష్కరించి మొదటి కస్టమర్లకు తాళాలు అందజేశారు. అనంతరం నీరజ్ చంద్ర మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అతుల్ ఆటో సేవలు అందిస్తుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనాలను ప్రవేశపెడుతున్నామన్నారు. రామ్‌కోర్ మేనేజింగ్ పార్టనర్ ప్రకాశరావు మాట్లాడుతూ వినియోగదారులకు విస్తృతమైన సేవలు అందించడం కోసం ఈ నెలాఖరు లోపు జిల్లాలోని నర్సరావుపేట, సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో 6 నూతన బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ శాఖలన్నీ 30-40 కిలో మీటర్ల మధ్యలో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. అన్నీ విభాగాల్లో అతుల్ ఆటోస్ నెం-1 అని గుర్తించి తాము ఈ డీలర్‌షిప్‌ను తీసుకున్నామని అన్నారు. వినియోగదారులు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రకాశరావు పిలుపునిచ్చారు.
అతుల్ ఆటో జోనల్ మేనేజర్ రామారావు మాట్లాడుతూ డబుల్ బ్యాటరీతో తీర్చిదిద్దిన ఈ వాహనాలు 200 కిలో మీటర్లు ప్రయాణించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామ్‌కోర్ డీలర్స్ ప్రతినిధులు, అతుల్ ఆటో మోటార్స్ ప్రతినిధులు, ఫైనాన్షియర్స్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే నగర ఆరోగ్యం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే నగరం పరిశుభ్రంగా, అందంగా, ఆరోగ్యంగా ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మాకినేని బసవ పున్నయ్య స్టేడియంతో పాటు 40 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో 3 వేలకుపైగా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.

విద్యార్థుల ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-వినుకొండ: 'స్వభావ స్వచ్ఛతా- సంస్కార్ స్వచ్ఛతా' అన్న నినాదంతో స్వచ్ఛతాహి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యా సంస్థలల్లో 'స్వచ్ఛత ప్రతిజ్ఞ' మునిసిపల్ కమీషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్, సచివాలయ సిబ్బంది, కస్తూరిభా బాలికల కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

మక్కెనకు జీవీ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జున రావు పుట్టినరోజు సందర్భంగా వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, శివ శక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి గోనుగుంట్ల లీలావతి, మక్కెనకు శుభాకాంక్షలు తెలిపారు.

బీసీల పక్షపాతి చంద్రబాబు

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటం, బీసీ రక్షణ చట్టానికి రూపకల్పన చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించటం పట్ల టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలకు చట్టసభల్లో సమానమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో వారికి 33శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనలను కేంద్రం ఆమోదానికి పంపాలని నిర్ణయించటం ద్వారా చంద్రబాబు బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో 3736 మద్యం దుకాణాల్లో కల్లుగీత కులాలకు 10శాతం కేటాయించటం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 100 మంది బీసీ విద్యార్థులతో ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిళ్ల బలోపేతానికి రూ.10కోట్లు కేటాయించటం, 23 జిల్లా కేంద్రా ల్లో బీసీ భవన నిర్మాణానికి స్థలాలు గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించటం తదితర కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి, క్యాబినెట్ నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు.

CHANGE OF NAME

I, **JAVVAGI CHANDRASEKHARA RAO** (Old Name), S/o. **Javvagi Kotaiah**, Resident of H.No. 7-6-343, Vasantarayapuram 2/2 Lane, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **JAVVAGI CHANDRASEKHAR RAO** (New Name) S/o. **Javvagi Kotaiah**. Hereafter my name is known as **JAVVAGI CHANDRASEKHAR RAO** (New Name) S/o. **Javvagi Kotaiah**.

CHANGE OF NAME

I, **BATTU NIKSAN BABU** (Old Name), S/o. **Battu Paul**, Resident of Door No. 7-6-335/30, Vasantharayapuram 2nd Line, Opp: Over Head Tank Lane, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **BATTU NIKSON BABU** (New Name) S/o. **Battu Paul**. Hereafter my name is known as **BATTU NIKSON BABU** (New Name) S/o. **Battu Paul**.

భజరంగ్ అంశంపై పోలీసులు విచారణ చేయాలి: ధూళిపాళ్ల

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: భజరంగ్ యాజమాన్యాన్ని బెదిరిం చిన అంశంపై పోలీసులు విచారణ చేయాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులో గల పొన్నూరు టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ధూళిపాళ్ల మాట్లాడారు. బెదిరించి, భయపెట్టి గుంటూరు నడిబొడ్డులో విలువైన ఆస్తిని అడ్డగోలుగా అంబటి మురళి కృష్ణ దోచుకున్నారని అన్నారు. భజరంగ్ యాజ మాన్యాన్ని బెదిరించిన ఘటనలో వైసిపి ముఖ్య నేతలున్నా రన్నారు. రేరా సభ్యులైన చందు సాంబశివరావు, కామేశ్వరరావులను మేనేజ్ చేసి ఆర్డర్ తెచ్చుకున్నారు. 2023 నవంబర్‌లో భజరంగ్ జూట్ మిల్లు యాజమా న్యంతో కొత్త అగ్రిమెంట్ చేసుకున్నారన్నారు. 510 ప్లాట్స్ లో 87 మాత్రమే భజరంగ్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నారన్నారు. కార్పోరేషన్ అధికారులు కూడా అంబటి మురళి కృష్ణతో కుమ్మక్కైయ్యారని, అధికా రులు ఇప్పటికీ టవర్ నిర్మాణం ఆపమని ఆర్డర్స్ ఇవ్వలేద న్నారు. బుధవారం కూడా కార్పోరేషన్ అధికారులు కంటి తుడుపు గానే పరిశీలనకు వెళ్లారన్నారు. అన్ని ఆధారాల తోనే అంబటి మురళి కృష్ణ దోపిడిపై మాట్లాడుతున్నానని అన్నారు. రూపాయి డబ్బులు పెట్టుబడి పెట్టకుండా కోట్ల రూపాయల ప్రాజెక్టును మురళి దక్కించుకున్నారు. సంఘం డెయిరీపై ఎటువంటి ఆధారాలు లేకుండానే గత ప్రభుత్వం హయాంలో అనేక ఆరోపణలు చేశారన్నారని విమర్శించారు.

హిందూ ఫార్మశిలో 'జన ఔషధి కేంద్రాలు' ఏర్పాటుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద, మధ్య తరగతి ప్రజలందరికీ చౌకగా ఔషధాలను అందించే లక్ష్యంగా జన ఔషధి కేంద్రాలను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఫార్మస్యూటికల్ మెడికల్ డివైజ్ బ్యూరో ఆఫ్ ఇండియా(పీఎంబీఐ)నోడల్ అధికారి డాక్టర్ ఏ.హరికృష్ణ పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం స్థానిక హిందూ ఫార్మశి కళాశాలలో ఫార్మస్యూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ డిపార్ట్‌మెంట్, ఎంటర్ ప్రిన్యూర్‌షిప్ సెల్ సంయుక్తంగా 'జన ఔషధి కేంద్రాలు'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ఆసక్తి గల ఫార్మాసిస్టులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే నిరుద్యోగ ఫార్మసిస్ట్‌లకు ఒక ఉపాధి అవకాశంగా, మంచి ఆదాయ మార్గంగా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు డాక్టర్ హరికృష్ణకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ప్రత్యూష, ఎంటర్ ప్రిన్యూర్‌షిప్ సెల్ కో-ఆర్డినేటర్ సీహెచ్.ప్రసాదరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు పూర్వవైభవం తీసుకువస్తా: మంత్రి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభ వం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్‌లో గల వీవర్స్‌శాలను గురువారం ఆమె సందర్శిం చారు. మంత్రి నారా లోకేష్ వీవర్స్‌శాలను సందర్శించాలని చెప్పడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వీవర్స్‌శాలలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి సవిత తెలి పారు. గత ఐదు సంవత్సరాలుగా చేనేత పరిశ్రమలు తీవ్రంగా నష్టపో యాయని, పరిశ్రమలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని నారా లోకేష్ ప్రత్యేకంగా చెప్పినట్టు ఆమె వెల్లడిం చారు. వీవర్స్‌శాలలోని మగ్గాలను మంత్రి సవిత పరిశీలించి చేనేత కార్మి కుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉన్న చేనేత పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న చేనేతలకు సబ్సిడీ అమలు చేసి పూర్వ వైభవాన్ని కల్పిస్తామని చెప్పారు. వీవర్స్‌శాల అభివృద్ధిపై నారా లోకేష్ తమతో ప్రత్యేకంగా చర్చించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన చేనేత మగ్గాల కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందం అబద్ధయ్య, దామర్ల రాజు, టి.జానకి దేవి, కె.అంకమ్మరావు, జి.ధనుంజయ రావు, హ్యాండ్లూమ్ ఏడీ వనజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో ఐఎంఏ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర వార్షిక సదస్సు నవంబర్ 22, 23, 24 తేదీలలో గుంటూరు వైద్య కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో జరుగుతుందని సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి.నందకిషోర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ టి.సేవ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఐఎంఏ హాలు నందు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సదస్సుకు కో-చైర్మన్‌గా డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌గా డాక్టర్ బి.నరేందర్ రెడ్డి, కో-సెక్రటరీగా డాక్టర్ వి.మహేష్, కన్వీనర్‌గా డాక్టర్ ఎస్.ఉమా శంకర్, కోశాధికారిగా డాక్టర్ బి.సాయికృష్ణ, కార్య నిర్వాహణ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. సదస్సు నిర్వాహణకు వివిధ కమిటీల చైర్మన్లుగా డాక్టర్ ఎస్. అమర్నాథ్, డాక్టర్ సీహెచ్.విశ్వేశ్వరరావు, డాక్టర్ ఎం.ఫణి కుమార్, డాక్టర్ జి.వేణుగోపాల్, డాక్టర్ టి.వాసు కిషోర్, డాక్టర్ ఎం.జగదీష్ కుమార్, డాక్టర్ కె.కృష్ణప్రసాద్, డాక్టర్ రమణ యశస్వి, డాక్టర్ వీవీ రామకుమార్, డాక్టర్ బీబీ అప్పారావు, మహిళా విభాగానికి డాక్టర్ పీఎన్ఎస్ హరిత సదస్సు వివిధ కమిటీలకు సంధానకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. సదస్సుకు అతిథులుగా ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్వి అశోకన్, కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ జే నాయక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంజెసి నాయుడు, కార్యదర్శి డాక్టర్ పి.ఫణిధర్, ఐఎంఏ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం తదితరులు పాల్గొంటారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని వైద్యులు అధిక సంఖ్యలో ఈ సదస్సుకు హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 75697 02090 నెంబర్‌ను గానీ లేదా www.imaapcon guntur.com గానీ సందర్శించవచ్చని వారు పేర్కొన్నారు.

వేమారెడ్డి ట్రస్టు విద్యా, సామాజిక సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన అన వేమారెడ్డి ట్రస్ట్ ద్వారా గుంటూరు నగరం జిల్లాలోని, రెడ్డి సమాజ బాలికల కోసం భోజన, వసతి గృహాన్ని ఏర్పాటు చేసి వేలాది మందిని విద్యావం తులుగా తీర్చిదిద్దిన కార్యవర్గ సభ్యుల విద్య, సామాజిక సేవలు అభినందనీయమని ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ పార్లమెంటు సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు. అన వేమారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉడుముల కోటి రత్నం సాంబిరెడ్డి రెడ్ల బాలికల వసతి గృహం లో స్థలదాత ఉడుముల సాంబ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వేదిక ద్వారా 57 మంది విద్యార్థినులకు పదివేల రూపాయలు చొప్పున 5,70,000 ఉపకార వేతనాలు, బండి సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ లక్ష రూపాయలు ఆర్థిక సహకారం జ్ఞాపికలు అందించారు. విశిష్ట అతి థిగా పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నర సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాకారం కోసం కృషి చేయాలని కోరారు. నరసరావుపేట మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్లోబలీకరణ నేపథ్యంలో ఏ రంగంలో రాణించాలన్నా కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీషు భాష పై ప్రతి విద్యార్థిని పట్టు సాధించాలని తెలియజేశారు. సభకు చల్లా అంజిరెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో డాక్టర్ మోదుగుల ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎస్ ఆర్ కే రెడ్డి, బండి సుధావాణి అశోక్ రెడ్డి, గాదె సుజాత, చాగంటి రఘురామిరెడ్డి, స్కాలర్‌షిప్ కమిటీ చైర్మన్ అండ్ స్థానిక కార్పొరేటర్ ఉడుముల లక్ష్మీశ్రీనివాస్ రెడ్డి, కంది సంజీవరెడ్డి, చాగంరెడ్డి శ్రీనివాసరెడ్డి, అనవేమ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి, కార్యదర్శి వణుకురి సూరారెడ్డి, కోశాధికారి ఉడుముల రాజేష్, సత్యనారాయణ రెడ్డి, వసతి గృహం పర్యవేక్షకురాలు సుజాత, పలువురు నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో యాక్సిస్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

ఏపీలో మరో ఆరు కొత్త శాఖలు

విశాలాంధ్ర/ గుంటూరు: ప్రైవేట్ బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద బ్యాంకింగ్ సంస్థగా అన్న యాక్సిస్ బ్యాంక్ కొత్తగా 6 శాఖలను ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కొత్త శాఖలు గుంటూరు జిల్లాలోని పొన్నూరు, అమరావతి రోడ్డులో, రావుల పాలెంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, తిరుపతి జిల్లా వెంకటగిరి, వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, అనంతపురం జిల్లా రాంనగర్(అనంత పురం) లో రానున్నాయన్నారు. చలపతి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ వీరాంజనేయులు, ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ డైరెక్టర్ దేగల ప్రభాకర్, బ్రహ్మర టౌన్‌షిప్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావులు గుంటూరులోని అమరావతి రోడ్డులో 194వ శాఖను బ్రాంచ్ ఆపరేషనల్ హెడ్ షేక్ రసూల్ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ %d% బ్రాంచ్ బ్యాంకింగ్, హెడ్ ఆర్పికా దీక్షిత్ మాట్లాడుతూ ఈ శాఖల ద్వారా, యాక్సిస్ బ్యాంక్ బ్యాంకింగ్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం తోపాటు ఈ ప్రాంతాల ఆర్థిక వృద్ధికి దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. బ్యాంక్ తన కస్టమర్లకు అత్యాధునిక సాంకేతికతను అందించడంతో పాటు రోజువారీ లావాదేవీలలో సులభంగా డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అవలంబించడానికి అవకాశం కల్పిస్తుందని అన్నారు. నగదు రహిత లావాదేవీల ద్వారా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి యాక్సిస్ బ్యాంక్ దేశవ్యాప్తంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్యానికి మందులు ఎంతో అవసరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆరోగ్యానికి మందులు ఎంతో అవసరమని డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఉమా జ్యోతి అన్నారు. జాతీయ ఫార్మసీ విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా గురువారం నాట్కో క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ విభాగం, చలపతి ఫార్మసీ కళాశాల సంయుక్తంగా చేపట్టిన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆసుపత్రి నుంచి నాజ్ సెంటర్ మీదుగా ఏసీ కళాశాలకు తిరిగి అక్కడ నుంచి ఆసుపత్రికి చేరుకుంది. ఈ సందర్భంగా రోగి భద్రత-మందుల బాధ్యత' అంటూ ఫార్మశీ విద్యార్థినులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. అదేవిధంగా వైద్య కళాశాల ఔషధ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుశృత హాలు నందు ఫార్మా కొవిజిలెన్స్ మందుల భద్రతకు ఒక ముందడుగు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ ఉమా జ్యోతి మాట్లాడుతూ రోగి మందులను సకాలంలో తీసుకోవడం వల్ల జీవితం విజయవంతం అవుతుందన్నారు. ఈ ర్యాలీలో ఫార్మకాలజీ హెచ్ఓడి డాక్టర్ శంకర్, డాక్టర్ సాల్మాన్ రాజు, డాక్టర్ త్రివేణి, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ సతీష్ కుమార్, నాట్కో సమన్వయకర్త వై. అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, ఈవెంట్స్, మెయిన్స్ పరీక్షలు తక్షణమే నిర్వహించాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.భూషణం, కె.భాస్కర్ డిమాండ్ చేశారు. గుంటూరు సెంట్రల్ లైబ్రరీ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 6,100 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో 95,208 మంది పోలీస్ అభ్యర్థులు ప్రాథమిక రాత పరీక్ష వ్రాసి అర్హత సాధించారని, వీరికి దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ రాత పరీక్షలు ఇప్పటివరకు నిర్వహించలేద న్నారు. రెండు సంవత్సరాలు కాలయాపన జరిగి పోలీస్ అభ్యర్థులు పూర్తిగా నష్టపోయారన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే న్యాయం జరుగుతుందని, అభ్యర్థులందరూ కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే, గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈవెంట్స్, మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని, అప్పటివరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహర్షి, నాని, రాంబాబు, అనిల్ కాంత్, విజయ్, గురు, వెంకటాపతి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిద్దాం: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించడం ద్వారా స్వచ్ఛ గుంటూరు సాధించుకోవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవాలో భాగంగా కమిషనర్, అధికారులు గురువారం క్షేత్ర స్థాయి పర్యటనలకు సైకిల్‌ని వినియోగించి, జీఎంసీ కార్యాలయం దగ్గర మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జీటీ రోడ్‌ను అధికారులు, ప్రజారోగ్య కార్మికులతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతిఒక్కరూ వ్యక్తిగత స్వచ్ఛతతో పాటు, పరిసరాల స్వచ్ఛతను పాటించాలన్నారు. స్వచ్ఛత హి సేవాలో భాగంగా గురువారం ఉదయం అధికారులు, సిబ్బంది, వార్డ్ సచివాలయ కార్యదర్శులు తమ రోజు వారీ విధులకు సైకిల్‌ని వినియోగించారన్నారు. సైకిల్ వినియోగం ద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గటమే కాకుండా, శారీరక ఆరోగ్యం కూడా దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ శ్యాం సుందర్, ఎంహెచ్ఓలు మధుసూదన్, రామారావు, మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవ ర్యాలీ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సచివాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అండగా ఉండి ఆదుకుంటామని మంత్రి భరోసా

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 33వ రోజు 'ప్రజాదర్బార్'కు వినతులు వెల్లువెత్తాయి. మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో సతమవుతున్న ప్రజలు... ఉండవల్లిలోని నివాసం వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతిఒక్కరి విజ్ఞప్తిని స్వీకరించిన మంత్రి.. పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

వైద్యసాయం అందించి ఆదుకోండి..

అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమారుడికి వైద్య సాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి రమణమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. భర్త చనిపోయిన తాను కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు కుమారులను పోషించుకుంటున్నానని, తన చిన్న కుమారుడికి గుండెల్లో నీరు చేరి అస్వస్థతకు గురయ్యాడని కన్నీటిపర్యంతమయ్యారు. ఎలాంటి ఆధారం లేని తన కుమారుడికి వైద్య సాయం అందించాలని కోరారు. ఇంజ నీరింగ్ చదివిన తనకు ఉద్యోగం లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని చినకాకానికి చెందిన ముదర్తి మౌనిక కోరారు. మతిస్థిమితం లేని కారణంగా తమ కుమారుడు మూడు నెలలు తప్పిపోవడంతో అతడికి ఇచ్చే దివ్యాంగ పెన్షన్ నిలిపివేశారని, తిరిగివచ్చిన కారణంగా పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరి సాయి నగర్‌కు చెందిన గుండా అన్నపూర్ణమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

మంచి వసతులతో గృహాలు మంజూరు చేయాలి..

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పశ్చిమ నియోజకవర్గంలో పేదలకు మంచి వసతులతో గృహాలను మంజూరు చేయాలని, వెనుకబడిన మేదర, రజకులకు, పీకల వాగు కట్ట మీద నివసిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథిని ఎమ్మెల్యే గల్లా మాధవి విజ్ఞప్తి చేశారు. గురువారం గుంటూరు పర్యటనకు వచ్చిన మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గల్లా మాధవి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నివాసంలో తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి నియోజకవర్గంలో పేదలు ఎదురుకుంటున్న సమస్యల్ని ఎమ్మెల్యే తీసుకుని వెళ్లారు. వాటిలో ప్రధానంగా... ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నియోజకవర్గంలో అనేక డివిజన్లో పర్యటించినప్పుడు అనేక మంది పేదలు తమకు ఉండటానికి ఇళ్ళు లేవని ఆవేదన వ్యక్తం చేశారని మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రధానంగా సీతమ్మ కాలనీలో 43 చెంచు కుటుంబాలు, వెంకటరమణ కాలనీలో మేదర, రజక కుటుంబాలు 15 వరకు ఉన్నాయని వీరికి సొంత గృహాలు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. నల్లచెరువు 18 నుండి 25 లైన్లు, నంబూరు సుభాని కాలనీలో సుమారు 110 మేదర కుటుంబాలు చుట్టుగుంట మరియు పీకలవాగు పరిసరాలలో 60 కుటుంబాలకు సొంత గృహాలు లేవు. కొన్ని కుటుంబాలు పీకల వాగు కట్టమీద మరియు డ్రైనేజీ కాలువల మీద ఇళ్ళు నిర్మించుకొని ఉంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలకు మంత్రి కొలుసు పార్థసారథి సానుకూలంగా స్పందించారు.

61 కుష్టు వ్యాధి కేసులు నమోదు: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 61 కుష్టు వ్యాధి కేసులు నమోదైనట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కె.విజయలక్ష్మీ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో 'నేషనల్ లెప్రసీ ఇరాడికేషన్ ప్రోగ్రాం యాక్టివిటీస్'పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ నమోదైన 61 కేసులలో స్త్రీలు 33 మంది, పురుషులు 25 మంది, పిల్లలు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో రిజిస్టర్ అయిన 61 లెప్రసీ కేసులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు ఆ పేషెంట్లకు కావలసిన తగు వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో సెక్టార్ వారిగా గ్రామాలలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి కుష్టు వ్యాధిగ్రస్తుల వివరా లను సేకరించి వారికి మెరుగైన వైద్య సేవలు అందేటట్లు చూస్తున్నామని, లెప్రసీ పేషెంట్లకు అంగవైకల్యం ఏర్పడకుండా ఖచ్చితమైన సర్వేతో వీలైనంత వరకు మొదటి దశలోనే పేషెంట్లను గుర్తించి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. బి.లక్ష్మానాయక్, టిహెచ్ వార్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. సోమల నాయక్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి.రాజా ప్రదీప్ జయకర్, జె.ముంశీకృష్ణ పారామెడికల్ ఆఫీసర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ జె.బసవయ్య, డి.జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు స్వచ్ఛత హి సేవ

విశాలాంధ్ర- నూజెండ్ల : మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గురువారం మూడో రోజు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు సైడ్ కాలలో పూడికలు తీసివేయడం, శానిటేషన్ చేయించడం జరిగిందని ఈవోపీఆర్డీ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో వైద్య సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. గ్రామాలలో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అనంతరం ముక్కెళ్లపాడు గ్రామంలో పాఠశాల విద్యార్థులతో మానవహారం నిర్వహించి స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి సంబంధించిన నినాదాలను విద్యార్థులచే పలికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరిస్తా: డా.విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కమీషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు ప్రతి 3 నెలలకొకసారి ఆశా కార్యకర్తలతో వారి సమస్యలపై నిర్వహించే సమావేశంలో భాగంగా గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మీ అధ్యక్షతన గురువారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల నుంచి 12 అర్జీలను డిఎంహెచ్ఓ స్వీకరించారు. అనంతరం వారినుద్దేశించి ఆమె మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, పరిధిలో లేని వాటిని పై అధికారులకు పంపి పరిష్కరిస్తానన్నారు. ఈ సమావేశంలో డీపీహెచ్ఎన్ఓ డాక్టర్ ప్రియాంక, హెచ్ఈఈఓ చంద్రశేఖర్, డీసీఎం సురేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి మండలికి ధన్యవాదాలు: కేసన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సెప్టెంబర్ 17న జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం, వెనుకబడిన తరగతులకు చెందిన బీసీల అభ్యున్నతికి, బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ల సాకారం పై చర్చించి, సానుకూల నిర్ణయాలు ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, బిసి సంక్షేమ శాఖామంత్రి సవితకు, మిగతా మంత్రి మండలి సభ్యులకు అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ లు అన్నారు. గురువారం స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా చట్టసభలలో రిజర్వేషన్లు కేటాయించాలన్న బీసీల డిమాండ్‌ను సాకారం చేస్తూ 33 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర మంత్రి మండలి చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని, ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేయించి, పార్లమెంటుకు పంపాలనుకోవడాన్ని హర్షిస్తున్నామన్నారు. కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దేశవ్యాప్తంగా చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు ఇదే అదునుగా పార్లమెంటులో చట్టబద్ధం చేయించడం ద్వారా వారి కీర్తి ప్రతిష్టలు బీసీల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను పునరుద్ధరించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాపితంగా బీసీల్లోని 139 కులాల వారికి లబ్ధి చేకూరేలా, 56 బీసీ కులాల విడివిడి కార్పోరేషన్లను పునర్వ్యవస్థీకరించాలని తీసుకున్న నిర్ణయాలతో పాటు, గత ప్రభుత్వం వలే కాకుండా ప్రతి కార్పోరేషన్ పాలకమండలికి నిధులు-విధులు కేటాయించాలన్నారు. జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ నుండి బీసీలకు రూ.100 కోట్ల మేర రాయితీ రుణాలు అందించేందుకు, రాష్ట్ర వాటా రూ 38 కోట్లను వెంటనే విడుదల చేయడం సంతోషదాయకమన్నారు. అలాగే గురుకుల విద్యార్థులకు వైకాపా ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన డైట్, కాస్మోటిక్ చార్జీల బకాయిల చెల్లింపుకు,వసతి గృహాల మరమ్మతుకు,విద్యార్థుల సామాగ్రి కోసం,ఉపకార వేతనాల మంజూరుకు కలిపి మొత్తం సుమారు రూ.250 కోట్లకు పైగా వెంటనే చెల్లించేలా సీఎం అధికారులను ఆజ్ఞాపించడం ముదావహమన్నారు. తొలిసారిగా బీసీల సాధికారితకు రాష్ట్ర మంత్రి మండలి ఒకేసారి ఇన్ని విధాన నిర్ణయాలను ప్రకటించినందుకు బీసీ సంక్షేమ సంఘం ధన్యవాదాలు తెలియజేస్తున్నదంటూ తన హర్షామోదాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ట్రెజరరీ కన్నా మాస్టర్, గౌరవ అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, రాష్ట్ర నాయకులు ముప్పాన వెంకటేశ్వర్లు, కొల్లూరి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పాలసీలో న్యాయం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గత ఐదు సం.ల నుండి ప్రభుత్వం మద్యం దుకాణాల్లో తాము పని చేస్తున్నామని అయితే కూటమి ప్రభుత్వం వచ్చే నెల నుండి ప్రైవేట్ వ్యక్తులకు టెండర్లు ద్వారా షాపులను కేటాయిస్తున్నట్లు ప్రకటించిందని దాంతో తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా తయ్యారు అయిందని తమను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని లేకుంటే ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ & ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాసల రామచంద్రరావు హెచ్చరించారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12,000 కుటుంబాలు ఇందులో పనిచేస్తున్నాం తమకు అన్యాయం జరిగితే రోడ్డున దతామని ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.గత ఐదు సం.రాల నుండి రాష్ట్ర ఆదాయం కోసం పనిచేస్తున్నాం. ఏ ఒక్క పార్టీ కో, ఏ ఒక్క వ్యక్తిగత వ్యక్తులకు తాము కొమ్ముకాసి పనిచేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయం కోసం మాత్రమే పని చేశామని అంతే కాకుండా కరోనా సమయం లో కూడా మా ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించామన్నారు. ప్రస్తుతం తామ పరిస్థితి తీవ్రమైన గందరగోళంగా ఉందని ప్రభుత్వం తమను కుడా అదుకొవాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మద్యం పాలసీ మీద ఏ నిర్ణయం తీసుకున్న మమ్ములను వేరే ఔట్‌సోర్సింగ్ విభాగానికి బదిలీ చేయవలసిందిగా కోరుతున్నామని, రానున్న 3 రోజుల్లో సానుకూల నిర్ణయం రాకపోతే నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ జి.చరణ్ కుమార్,ఎస్.చిట్టిబాబు,పి. మోహన్ రావు,వై.రాజ సూర్య,తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ టెక్నాలజీ వాడుకపై వర్క్ షాప్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : భవిష్యత్తు లో టెక్నాలజీ లను నిజజీవితంలో ఎలా వాడుకోవాలో తెలియజేస్తూ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐఎంఎల్ అండ్ డేటా సైన్స్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. కేతనకొండలోని ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో బుధ గురువారాలలో నిర్వహించిన వర్క్ షాప్ లో కళాశాల ప్రిన్సిపల్ కే రామకృష్ణయ్య వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ సాయిరాం లు మాట్లాడుతూ వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించిన ఫ్యాకల్టీస్ ను కూడా ఈ వర్క్ షాప్ లో పార్టిసిపేట్ చేయడం జరిగింది తెలిపారు. ఇలాంటి వర్క్ షాప్ లు మరెన్నో ఆర్కే కాలేజ్ లో జరుగుతూ ఉంటాయని వాటిని ఉపయోగించి విద్యార్థులు మంచి బాటలో నడవాలి అని కోరారు ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కోటేశ్వరరావు, షేక్ షాబజ్, ఆయా డిపార్ట్ మెంట్ లకు సంబంధించిన అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శైలజకు రసాయనశాస్త్రంలో డాక్టరేట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఓ శైలజకు కృష్ణా విశ్వవిద్యాలయం రసాయనశాస్త్రంలో డాక్టరేట్‌ను ప్రకటించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి తెలిపారు. ఆహార నమూనాల పరిశీలనకు సంబంధించి రసాయనశాస్త్రంలో నూతన అంశాలను వివరించటంపై సమర్పించిన పరిశోధన పత్రానికి కృష్ణా విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రకటించినట్లు పేర్కొన్నారు. రసాయనశాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ ఎం మనోరంజని సారథ్యంలో ఈ పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, హిందూహైస్కూల్స్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావులు శైలజను అభినందించినట్లు ఆమె పేర్కొన్నారు.

ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ సరికొత్త పథకం 'ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్'ను ప్రారంభించింది, ఇది మార్కెట్ లింక్డ్ పెన్షన్ ప్రొడక్ట్‌ని వినియోగదారులకు ఖర్చు, పన్ను సమర్థవంతమైన రిటైర్‌మెంట్ ఫండ్‌ను నిర్మించడానికి వీలు కల్పిస్తుంది. రిటైర్‌మెంట్ ప్లానింగ్ అనేది కీలకమైన అంశం.. కస్టమర్‌లందరూ ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేందుకు తప్పనిసరి. ఈ ప్రత్యేకమైన పథకం రిటైర్‌మెంట్ ప్లానింగ్‌లో చేరడం, ఆదాయాన్ని పెంచే దశలు రెండింటినీ సమర్థవంతంగా ప్రణాళిక చేసుకోవడానికి వినియోగదారులకు సహాయపడుతుంది.

22న 'అక్షరశిల్పి ఆత్రేయ' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మనసు కవి ఆచార్య ఆత్రేయ 35వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ ఈ నెల 22వతేదీన సాయంత్రం 6గంటలకు హోటల్ ఐలాపురంలో ఆవిష్కరిస్తారని ఎక్స్‌రే ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రవాణా,యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రముఖ సినీ దర్శకులు యస్.వి.కృష్ణారెడ్డి, విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్, డాక్టర్ ఇంద్ల రామసుబ్బారెడ్డి, కొల్లూరి అతిథులుగా హాజరవుతారన్నారు.

అక్టోబర్ 3 నుండి 12 వరకు శరన్నవరాత్రులు

విశాలాంధ్ర అవనిగడ్డ : అక్టోబర్ 3 వ తేది నుండి 12 వ తేది వరకు శరన్నవరాత్రులు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 3 వ తేదిన రాజరాజేశ్వరి సమేత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని అమ్మవారికి ప్రతి రోజు అలంకారాలు జరుగుతాయని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వ్యాపార రంగాలకు ఆర్థిక సాయంపై సీఎంకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వరదల కారణంగా నష్టపోయిన వ్యాపార రంగాలకు ఆర్థిక సహాయం ప్రకటించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలను తెలియచేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ అధ్యక్షులు పక్కలగడ్డ భాస్కరరావు తెలిపారు. వ్యాపార సంస్థలను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవటం ఇదే తొలిసారి అన్నారు.విజయవాడతో పాటు రాష్ట్రం లోని ఇతర ప్రాంతాల్లో వరద భాదితులను ఆదుకునేందుకు ప్రజలకు,వ్యాపారస్తులకు రుణాలకు సంబంధించి బ్యాంకులు ఏడాది పాటు మారిటోరియం కల్పించినందుకు, కిరాణా దుకాణాలు, హోటళ్ల వంటి చిన్న వ్యాపారాలకు ఒక్కో దుకాణానికి రూ 25,000, రూ.40 లక్షల కంటే తక్కువ టర్నోవర్ కలిగిన ఎంఎస్ఎంఈ లకు ఒక్కో ఇష్టబ్లిషమెంట్ కు రూ. 50,000/-, రూ. 40 లక్షల నుంచి రూ.1.50 కోట్ల టర్నోవర్ కలిగిన ఎంఎస్ఎంఈ లకు ఒక్కో ఇష్టబ్లిషమెంట్ కు రూ. 1,00,000/,రూ.1.50 కోట్ల కంటే టర్నోవర్ కలిగిన ఎంఎస్ఎంఈ లకు ఒక్కో ఇష్టబ్లిషమెంట్ కు రూ.1,50,000 /- పరిహారం ప్రకటించినందుకు, వినియోగ రుణాలు పొందడానికి వీలు కల్పించినదుకు, దుకాణాలు, వాణిజ్య సంస్థలకు ఎంఎస్ఎంఈల రుణాలను రీ షెడ్యూల్ చేసి రెండేళ్లపాటు మారిటోరియం ఇవ్వాలని బ్యాంకులను అడిగినందుకు, ఈ ప్రభుత్వం విజయవాడతో పాటు రాష్ట్రం లోని ఇతర ప్రాంతాల్లో వరద భాదితులను ఆదుకునేందుకు పరిహారం ప్యాకేజ్ ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ తరుపున సీఎంకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాము. నష్టపోయిన వ్యాపారస్తులకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న ముద్ర లోన్స్, సబ్సిడీ లోన్స్,బ్యాంకు లోన్స్ అతి తక్కువ వడ్డీ రేట్లకు ఇప్పించవలసిందిగా కోరుచున్నాము అన్నారు.

వరదల్లో నష్టపోయిన వ్యాపారులను ఆదుకోవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : వరదల కారణంగా నష్టపోయిన వారికి ఒక్కో ఇంటికి రూ.25 వేలు, చిరు వ్యాపారులకు రూ. 25 వేల చొప్పున పరిహారం అందిస్తామని చంద్రబాబు ప్రకటించడం పట్ల విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గద్దం బాల వెంకట రవికుమార్, ప్రధాన కార్యదర్శి పక్కలగడ్డ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. నష్టపోయిన సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)ల్లో రూ.40లక్షల నుంచి రూ.1.5 కోట్ల టర్నోవర్ ఉన్న వాటికి రూ. లక్ష, రూ.1.5 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న వాటికి రూ.1.5 లక్షలు ఇస్తామని ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే విజయవాడ దేశంలో అతి పెద్ద వాణిజ్య కేంద్రం అయినందున, భారీగా జీఎస్టీ చెల్లించే వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులు ఎంఎస్ఎంఇ యంత్రాలు, ఐరన్ వస్తువులు, పేపర్ బండిల్స్, క్లాత్ బండిల్స్,బియ్యం, పంచదార, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు, గృహోపకరణాలు, ఆటోమొబైల్ పరికరాలు, ఆహార ఉత్పత్తులు, ఫర్నీచర్, ప్లైవుడ్, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, ఫ్లోర్ మిల్స్, కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి అన్ని రకాల వ్యాపారులు, వర్తకులు వరదల్లో పూర్తిగా చితికిపోయినందును వారిని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో వర్తక,వ్యాపారులను ఆదుకునే విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, బ్యాంకుల నుంచి కూడా ఆర్థిక తోడ్పాటును అందించేందుకు సహకరించాల్సిందిగా వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కుందుర్తి వేంకటకృష్ణకు రంగస్థల దీప్తి పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రఖ్యాత రంగస్థల నటులు కుందుర్తి వేంకటకృష్ణకు రంగస్థల దీప్తి పురస్కారం ప్రదానం జరిగింది. జంధ్యాల రాధాకృష్ణ ఆశీస్సులతో శ్రీ రామకృష్ణ నాట్యమండలి 49వ వార్షికోత్సవం గురువారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై ఘనంగా జరిగింది. రంగస్థల నటులు డాక్టర్ జొన్నలగడ్డ జగన్మోహనరావు, అతిథులు పురస్కారాన్ని కుందుర్తికి ప్రదానం చేశారు. ఇదే వేదికపై కళా సేవక్ పురస్కారాలను రంగస్థల నటీ నటులు అమ్ముల పార్వతి, అమ్ముల సువర్ణ, బి నాగలక్ష్మి, ఎస్ కోటేశ్వరి, తాడేపల్లి వెంకట సుబ్బారావు, టి గణేష్ కుమార్, హార్మోనియం, డోలక్ విద్వాంసులు చింతలపూడి నాగేశ్వరరావు, ఎండి పెద్దబాబు, నాట్యా చార్య కె వాసుదేవరావు లకు, యువ కళా పురస్కారములు జి ఎన్ డి కుసుమ సాయి, బి రూపశ్రీ, పొన్నపల్లి సాయి శంకర్, ఎం డి బేగ్, చింతా దుందీ కృష్ణ లకు ప్రదానం చేశారు. అతిథులుగా గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ పి.వి. ఎన్.కృష్ణ, పసుమర్తి విజయభాస్కరశర్మ, చింత వెంకటేశ్వర్లు, పిల్లుట్ల లక్ష్మీకాంతశర్మ, వేముల సూరిబాబు, గంధం రాజేశ్వరి పాల్గొన్నారు.

ఊపిరి పోసిన కూటమి పాలన : ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ : ఐదేళ్ల వైసీపీ అరాచకం నుంచి రూ.5 కే కడుపు నింపే స్థితికి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం అన్నారు. ఇది మంచి ప్రభుత్వం' నినాదంతో వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రచారం ఈ నెల 20 నుంచి 'ఇది మంచి ప్రభుత్వం' నినాదంతో ఆరు రోజులపాటు ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలుస్తామని ఆమె తెలిపారు.

ఘనంగా 'స్పేస్ ఆన్ వీల్స్'

విశాలాంధ్ర-వీరులపాడు: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు, సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ "స్పేస్ ఆన్ వీల్స్" ప్రోగ్రామ్ ని నిర్వహించటం దేశం గర్వించదగ్గ విషయమని మండల ఎం ఈ ఓ కెన్నడీ అన్నారు. వీరులపాడు మండలం,పొన్నవరం గ్రామంలో ఏకత్వ పాఠశాల లో భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ , విభా సంస్థ తో సంయుక్తంగా ఏర్పాటు చేసిన "స్పేస్ ఆన్ వీల్స్" ప్రోగ్రామ్ లో ముఖ్య అతిథి గా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ కు చెందిన బస్ లో రాకెట్, ఉపగ్రహ ఛాయ చిత్రాలను, గగనతలంలోకి రాకెట్ ద్వారా ఉపగ్రహాలను విడుదల చేసే నమూనా చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆ చుత్రాలను ఎంతో ఆశక్తి గా తిలకించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకత్వ పాఠశాల చైర్మన్ అమరనేని రమేష్,మేనేజింగ్ డైరెక్టర్అమరనేని మనోజ్, ప్రిన్సిపాల్ సూర్యకుమారి, ఆర్ఎస్ఎస్ ఎన్టీఆర్ జిల్లా పిఆర్ఓ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.